TIMES OF VARTHA (11-08-2025)_times of varha main (13-2).qxd 8/11/2025 4:37 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ సోమవారం, 11 - ఆగష్టు - 2025 సంపుటి : 16 సంచిక : 12 పేజీలు 08 వెల : 6/-


## వరదను కట్టడి చేద్దా..

# ట్రంక్ లైన్ గీద్దాం

**భారీ పైపులతో కూడిన వ్యవస్థ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్న సీఎం రేవంత్.. హైదరాబాద్లోని అమీర్పేట, ఎస్సార్నగర్ ప్రాంతాల్లో ఆకస్మిక పర్యటన**

- బౌద్ధనగర్, గంగుబాయి బస్తీ, రిలయన్స్ లైన్లలో డ్రైనేజీ నాలాల పరిశీలన
- మైత్రి వనం వద్ద నీరు నిలిచిపోవడంపై ఆరా.
- డ్రైనేజీ వ్యవస్థ మార్పు చేర్పులపై అధికారులకు సూచనలు
- బాలుడితో కలిసి బౌద్ధనగర్లో తిరిగిన రేవంత్
- ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామన్న సీఎం రేవంత్..

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

భారీ వర్షాల తాకిడికి అతలాకుతలం అవుతున్న హైదరాబాద్ అమీర్‌పేట్, ఎస్సార్వగర్ ప్రాంతాల్లో సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం సడెన్ ఇన్స్పెక్షన్ చేశారు. వరద ముంపు ముప్పును శాశ్వతంగా నివారించేందుకు ట్రంక్ లైన్ ఏర్పాటు అత్యవసరమని గుర్తించిన సీఎం, తక్షణ చర్యలు చేపట్టాలని జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

### వరద నీటితో ముంపు-కారణాలను స్వయంగా పరిశీలన



బౌద్ధనగర్, గంగుబాయి బస్తీ, రిలయన్స్ లైన్లలో డ్రెయినేజీ నాలాలను పరిశీలించిన సీఎం, మైత్రివనం వద్ద నీరు నిలిచిపోవడానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఆర్‌నగర్ నుండి బౌద్ధనగర్ వరకు ఉన్న మురుగునీటి కాలువ రోడ్డు కంటే ఎత్తులో ఉండటాన్ని గమనించిన ఆయన, "ఇది ఎలా డిజైన్ చేసారు?" అని అధికారులను ప్రశ్నించారు. కాలువ ఎత్తు వల్లే నీరు వెనుకకు వచ్చి బౌద్ధనగర్‌లో ముంపు వస్తోందని గుర్తించారు.

### చెరువు పూడ్చివేతపై సీఎం సీరియస్

గంగుబాయి కుంట ప్రాంతంలో 25 ఏళ్ల క్రితం చెరువు ఉండేదని, అక్కడ బతుకమ్మ వేడుకలు జరిపేవారని స్థానికులు వివరించారు. ఆ చెరువును పూడ్చేసి ప్రైవేట్ ఆసుపత్రి వాహనాల పార్కింగ్‌గా వినియోగిస్తున్నారని ఫిర్యాదు చేశారు. దీనిపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు ఆ కుంట పూర్వాపరాలను పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు.

### బాలుడి భుజంపై చేయి వేసి సమస్యలు విన్న సీఎం

బౌద్ధనగర్‌లో పర్యటిస్తున్న సీఎం వద్దకు ఏడో తరగతి చదువుతున్న జశ్వంత్ అనే బాలుడు వచ్చి తన సమస్యను వివరించాడు. వర్షాకాలంలో వరద ముప్పు వల్ల చదువులకు అంతరాయం కలుగుతోందని, పుస్తకాలు కూడా తడిసిపోయాయని బాలుడు చెప్పాడు. దీనిపై సీఎం రేవంత్ "ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం" అని హామీ ఇచ్చారు. బాలుడి భుజంపై చేయి వేసి, బస్తీలో నడుస్తూ ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడారు.

### కార్పొరేటర్, స్థానికుల ఫిర్యాదులు

అమీర్‌పేట్ కార్పొరేటర్ కేతినేని సరళ, ఎర్రగడ్డ, యూసుఫ్‌గూడ ప్రాంతాల నుండి భారీగా నీరు వస్తోందని, లెవలింగ్ లోపాల వల్ల కొన్ని బస్తీలు తరచుగా ముంపునకు గురవుతున్నాయని సీఎంకు వివరించారు. దీనిపై జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులకు సమన్వయం చేసుకొని సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సీఎం సూచించారు.

## కర్ణాటక సీఎం, డిప్యూటీ సీఎంతో ప్రధాని మోదీ మెట్రో రైడ్

ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కలిసి ఆదివారం మెట్రో రైడ్ చేశారు. రాజకీయంగా ఎప్పుడూ కర్ణాటక సర్కారుపై విమర్శలు చేసే ప్రధాని.. ఇవాళ ఆ రాష్ట్ర సీఎం, డిప్యూటీ సీఎంలతో అప్యాయంగా మాట్లాడుతూ కనిపించారు. బెంగళూరు లో జరిగిన నూతన మెట్రో లైన్ ప్రారంభోత్సవం ఈ అరుదైన దృశ్యానికి వేదికైంది. ఆదివారం బెంగళూరులో ఎల్లో మెట్రో లైన్ ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్వీ రోడ్ మెట్రో స్టేషన్‌లో ప్రధానికి స్వాగతం పలికిన సీఎం సిద్ధరామయ్య.. పుష్పగుచ్ఛం అందిస్తూ ఆయన చేతిని పట్టుకుని ఆప్యాయంగా పలకరించారు.



## 15 నుంచి ఫాస్టాగ్ వార్షిక పాస్




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :


భా రత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఎఐ) వాహనదారులకు ఒక శుభవార్త అందించింది. టోల్ ప్లాజాల వద్ద చెల్లింపులను మ రింత సులభతరం చేసేందుకు 'ఫాస్టాగ్ వార్షిక పాస్'ను ప్రవేశపెట్టనుంది. ఈ కొత్త పథకం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15 నుంచి అందుబాటులోకి రానుంది. తరచుగా జాతీయ రహదారులపై ప్ర యాణించే వారికి పదేపదే రీఛార్జ్ చే సుకునే శ్రమను తగ్గించడమే ఈ ప థకం ముఖ్య ఉద్దేశం. ఈ వార్షిక పా స్ ధరను రూ. 3,000గా నిర్ణయించారు. ఈ మొత్తాన్ని చెల్లించిన ప్రైవే ట్ వాహన యజమానులు ఏడాది పాటు లేదా 200 ట్రిప్పుల వరకు టో ల్ చెల్లించాల్సిన అవసరం ఉండదు. కార్లు, జీపులు, వ్యాన్‌ల వంటి వాణి జ్యే తర వాహనాలకు మాత్రమే ఈ సౌకర్యం వర్తిస్తుంది. ఈ పాస్‌ను కొ నుగోలు చేయాలంటే వాహనానికి ఇ ప్పటికే ఫాస్టాగ్ యాక్టివ్‌గా ఉండాలి. 'రాజ్‌మార్గ్ యాత్ర' యాప్ లేదా ఎన్‌హెచ్ఎఐ అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే, ఈ పాస్ కేవలం ఎన్‌హెచ్ ఎఐ, కేంద్ర రవాణా మంత్రిత్వ శాఖ పరిధిలోని జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలపై మాత్రమే చెల్లుబాటు అవుతుందని అధికారులు స్పష్ట పర్చారు. ముంబై-పుణె ఎక్స్‌ప్రెస్‌వే, సమృద్ధి మహామార్గ్, అటల్ సేతు వంటి రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని రహదారులపై ఈ పాస్ పనిచేయదు. అటువంటి మార్గాలలో ప్రయాణించేటప్పుడు ఫాస్టాగ్ వ్యాలెట్ నుంచి యథావిధిగా టోల్ రుసుము కట్ అవుతుంది. ఒక వాహనంపై తీసుకున్న పాస్‌ను మరో వాహనానికి బదిలీ చేయడానికి వీలుండదు. అలాగే, 200 ట్రిప్పులు లేదా ఏడాది గడువు ముగిసిన తర్వాత పాస్ గడువు ముగు స్తుంది. వినియోగదారులు కావాలనుకుంటే మళ్లీ కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ పాస్‌కు ఆటో -రెన్యూవల్ సౌకర్యం ఉండదు.

## డిజిటల్ ఓటర్ లిస్ట్‌ను బయటపెట్టాలి

### ఈసీని డిమాండ్ చేసిన రాహుల్

### రాహుల్ గాంధీకి కర్నాటక సీఈఓ నోటీసులు

**న్యూఢిల్లీ :** లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై మరోసారి ఎన్నికల కమిషన్‌ను లక్ష్యంగా చేసుకొని విమర్శలు గుప్పించారు. సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా ఓ వీడియోను షేర్ చేశారు. 'ఓటు దొంగతనం అనేది ఒక వ్యక్తి, ఒక ఓటు అనే ప్రాథమిక ప్రజాస్వామ్య సూత్రంపై దాడి. స్వేచ్ఛాయుతమైన, నిష్పాక్షికమైన ఎన్నికలకు స్వచ్ఛమైన ఓటరు జాబితా అవసరం. ఎన్నికల కమిషన్‌కు తమ డిమాండ్ స్పష్టంగా ఉంది. అందువల్ల పారదర్శకతను చూపించాలి. డిజిటల్ ఓటర్ లిస్ట్‌ను బయటపెట్టాలి. తద్వారా ప్రజలు, రాజకీయ పార్టీలు దాన్ని స్వయంగా ఆడిట్ చేయాలి. మీరు కూడా మాతో చేరి ఈ డిమాండ్‌కు మద్దతు ఇవ్వొచ్చు. votechori.in/ecdemand వెబ్‌సైట్‌లోకి వెళ్లండి.. లేదంటే 9650003420 నంబర్‌కు మిస్డ్‌కాల్ ఇవ్వండి' అని రాహుల్ పిలుపునిచ్చారు. ఈ పోరాటం ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికేనని స్పష్టం చేశారు. వీడియోలో బీజేపీ, ఎన్నికల కమిషన్ కుమ్మక్కై ఎన్నికల్లో భారీ మోసానికి పాల్పడ్డారని మరోసారి ఆరోపించారు. కర్నాటకలోని ఓ నియోజకవర్గం పరిధిలో ఓటరు విశ్లేషణకు సంబంధించి



వివరాలను ఉదహరించారు. బెంగళూరు సెంట్రల్‌లోని కేవలం ఒక అసెంబ్లీ నియోజకవర్గంలో లక్షకుపైగా ఫేక్ ఓటర్లను గుర్తించినట్టు పేర్కొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం, 11-08-2025


## ప్రజాక్షేమం కొరకే ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ప్రజల క్షేమం కొరకే ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఎల్లప్పుడూ పనిచేస్తుందని సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమొద్దీన్, ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్ లు తెలిపారు. పట్టణంలో నూతనంగా నిర్మించిన రైల్వే ఫ్లై ఓవర్ వంతెనపై గత కొద్ది కాలంగా వరుసగా పడుతున్న వర్షాల కారణంగా గుంతలు ఏర్పడి, ప్రమాదకరంగా మారడంతో ఆదివారం ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గుంతలను తాత్కాలికంగా పూడ్చి వేశారు. ఈ సందర్భంగా అజీమొద్దీన్, ప్రభుదేవ్ లు మాట్లాడుతూ, రైల్వే ఫ్లై ఓవర్ వంతెన పై ఏర్పడిన గుంతలు ప్రమాదకరంగా మారడంతో, గుంతలను తాత్కాలికంగా పూడ్చి వేయడం జరిగిందని తెలిపారు. ఈ వంతెనపైనా రాత్రి సమయంలో సింగరేణి కార్మికుల తమ ద్విచక్ర వాహనాలపై విధులకు వెళ్లి రావడం జరుగుతుందని, ఒకానొక సమయంలో గుంతలు కనపడక రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని, వంతెన కు మరమ్మతులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ జిల్లా అధ్యక్షుడు నందిపాట రాజ్ కుమార్, కార్యదర్శి గాండ సంజీవ్, సభ్యులు ఎండి జావిద్ పాషా, అబిద్, చరణ్, రాజు లు పాల్గొన్నారు.

# కొత్త గనులు, కొత్త ఉద్యోగాలకై కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

- విద్యావ్యవస్థ బలోపేతానికి కృషి
- రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసం చేసిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం
- ఎన్నికల సమయంలో హాక్ అవుతున్న ఈవీఎం మిషిన్లు
- రాష్ట్ర కార్మిక, మైనింగ్, ఉపాధి కల్పన శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



సింగరేణి సంస్థలో కొత్త గనులు, కొత్త ఉద్యోగాలు తీసుకు వచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, కొత్త గనుల టెండర్ లో సింగరేణి సంస్థ సైతం పాల్గొనేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని రాష్ట్ర కార్మిక, మైనింగ్, ఉపాధి కల్పన శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఆదివారం నియోజవర్గ పర్యటనలో భాగంగా ముందుగా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం బి1 క్వార్టర్‌లో నియోజకవర్గంలోని ప్రభుత్వ అధికారులతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాల పురోగతిపై రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రోడ్లు డ్రైనేజీలు తదితర పలు అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణపై పంచాయతీరాజ్, మున్సిపల్, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, గత బిఆర్ఎస్ ప్రభుత్వం తన పదేళ్ల పరిపాలనలో చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదని ఆరోపించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా కృషి చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారులోకి వచ్చిన వెంటనే పదివేల టీచర్ల పోస్టులు భర్తీ చేయడం జరిగిందని, నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ బాగుందని ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ విద్యా సంస్థలలో 70 శాతం అడ్మిషన్లు పెరిగాయన్నారు. సింగరేణిలో నూతన గనులను తీసుకురావడానికి కృషిచేసి, స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. బీహార్ లో ఒక్కొక్క నియోజకవర్గంలో లక్ష దొంగ ఓట్లు నమోదు అయ్యాయని రాహుల్ గాంధీ మీడియా ముందు బహిర్గతం చేశారన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఓటర్ జాబితాను ఇవ్వమని ఎన్నికల కమిషన్ ను రాహుల్ గాంధీ కోరితే డేటా ఢిల్లీ చేశామని ఎన్నికల కమిషన్ చెప్పడం విడ్డూరంగా ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రజల సొంతింటి కల ఆకాంక్షను గత బిఆర్ఎస్ ప్రభుత్వం నమ్మించి మోసం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేస్తున్నామని, చెన్నూరు నియోజకవర్గంలో 3800 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని తెలిపారు. అదేవిధంగా చెన్నూరు నియోజకవర్గం ప్రజలకు తాగునీటి కష్టాలు తీర్చేందుకు 100 కోట్ల రూపాయలతో అమృత స్కీం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు. అదేవిధంగా చెన్నూరు నియోజకవర్గంలో ఇసుక మాఫియా, భూ దందాలకు చెక్ పెట్టమని తెలిపారు. లక్ష కోట్ల రూపాయలతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ కమిషన్లకే పరిమితమైందని, అవే లక్ష కోట్లతో తెలంగాణలో నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు వచ్చేవన్నారు. కేవలం కమిషన్ల కోసమే గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టులు చేపట్టిందని ఆరోపించారు. దేశంలో ఎన్నికల సరళిని ఈవిఎంలతో కొనసాగించాలని ఎన్నికల కమిషన్ ను రాహుల్ గాంధీ కోరితే, బీజేపీ తప్పుపడుతుందని, ఈవీఎం మిషన్లో ఎన్నికల సమయంలో హాక్ అవుతున్నాయని ఆరోపించారు. ఎన్నికల ఓటింగ్ ప్రక్రియలో అవకతవకలకు తావు లేకుండా బ్యాలెట్ పద్ధతిని ప్రవేశపెట్టాలని అన్ని పార్టీలు కోరుతున్నాయని తెలిపారు.

## అనాథలుగా మారిన ఆడపిల్లలకు అండగా నిలిచిన ఎన్నారై

**పెద్దబోయిన అరుణ్**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన తడకమళ్ళ వెంకన్న అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. వెంకన్న భార్య రాములమ్మ మూడు సంవత్సరాల క్రితం కన్నుమూశారు. వారి ఇద్దరు ఆడపిల్లలు అనాథలుగా దిక్కుతోచని పరిస్థితిలో ఉన్న వారికి మండల కేంద్రానికి చెందిన ఎన్నారై పెద్దబోయిన అరుణ్ కుమార్ రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. ఆదివారం అరుణ్ మిత్ర బృందం ఆధ్వర్యంలో అనాథ ఆడపిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ కు తమను ఆదుకున్నందుకు అనాథ ఆడపిల్లలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దబోయిన అజయ్ కుమార్, సతీష్, గోపగాని రమేష్ గౌడ్, గోపగాని శ్రీను, తడకమళ్ళ రవికుమార్, బొజ్జ సాయి కిరణ్, పోలేపల్లి అశోక్, కటకం లోకేష్, శివ, మల్లికార్జున్, శ్రీకాంత్, మనోజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులందరూ రైతు భీమాకు దరఖాస్తు చేసుకోవాలి

**మండల వ్యవసాయ అధికారిని జి కిరణ్మయి**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి రూరల్:-

మండలంలోని రైతులందరూ త్వరితగతిన రైతు భీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని జి కిరణ్మయి కోరారు. మండలంలోని అమరవాది గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణంలో ఆదివారం ఆమె, వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్ కనకరాజు తో కలిసి కొత్తగా పట్టా పాస్ వచ్చిన పట్టదారుల నుండి రైతు భీమా దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కొత్త పట్టాదార్ రైతులు, జూన్ 5 వరకు పట్టా పాస్ పుస్తకం వచ్చిన వారికి, ఇంతవరకు రైతు భీమా చేసుకొని రైతులు మాత్రమే రైతు భీమా కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతు భీమా దరఖాస్తు కొరకు దరఖాస్తు ఫారం, రైతు పట్టాదార్ పాస్ పుస్తకం నకలు కాపీ, రైతు ఆధార్ కార్డు నకలు కాపీ, నామిని ఆధార్ కార్డు నకలు కాపీ తీసుకొని సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని రైతు వేదికలో సంప్రదించాలని సూచించారు. ఈ పథకంలో దరఖాస్తు చేసుకోవడానికి ఆగస్టు 13 చివరి తేదీ అని, రైతులందరూ గమనించి ఆగస్టు 12 వరకు దరఖాస్తు చేసుకుంటే, అధికారులకు పరిశీలించకుంటకు అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు అధికారులకు సహకరించి, త్వరగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.



## 11వ తుంగతుర్తికి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాక

**వికలాంగుల వృద్ధుల ఒంటరి మహిళల పింఛన్ పెంపుకై మరో పోరాటం**

**ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ బచ్చలకూరి వెంకటేశ్వర్లు**

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



ప్రస్తాల గ్రామంలో వృద్దుల విద్యార్థుల వికలాంగుల ఆసల పెంచల పెంపుకై వికలాంగులకి 4000 నుండి 6000 పెంచాలి, వృద్ధులు ఒంటరి మహిళలకు 2000 నుంచి 4000 చేయాలని డిమాండ్ చేస్తూ పద్మశ్రీ గౌరవ మందకృష్ణ మాదిగ ఆదేశం మేరకు ఈరోజు పస్తాల గ్రామంలో వికలాంగుల వృదుల వితంతుల ఒంటరి మహిళల, మహిళల ఆసరా పింఛన్ల సమావేశానికి సభాధ్యక్షులు బొజ్జ అశోక్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు బచ్చలకూరి వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ రుద్రపంగు సురేష్,మాట్లాడుతూ తుంగతుర్తి వెంకటేశ్వర ఫంక్షన్ లో జరిగే సన్నాక సదస్సు సభకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాబోతున్నారు కాబట్టి గ్రామస్థాయి, మండల స్థాయి నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్న సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులు బొజ్జ సైదులు మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి, వీ హెచ్ పి ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం ఖాసిం, జిల్లా అధ్యక్షులు చింత సతీష్ , నియోజవర్గ ఇన్చార్జి ఎం.ఎస్.పి పాల్వాయి బాలయ్య మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ చెడుపాక గంగరాజు , ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కొండగడుపుల శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు బొంకూరు కృష్ణమాదిగ, మండల నాయకులు కండె అనిల్, చింతకుంట్ల నరేంద్రర్, మాదిగ, బొజ్జ సతీష్, మిరియాల చింటూ,బొజ్జ రవి, బొజ్జ వెంకన్న, బొజ్జ బజార్, పోగుల లింగమ్మ,నాతి ఎంకన్న,సైదమ్మ,నాతి సత్తయ్య,చిత్తలూరు సత్తమ్మ,వడ్డకొండ్ల సోమయ్య, మేడే మాణిక్యం,శనిగ పువ్వుల మంగమ్మ, భాగ్యమ్మ, నరసయ్య, కాత్రేగుల సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

## ఇడి విచారణకు నటుడు రానా

బెట్టింగ్ యాప్ ప్రమోషన్ల కేసులో సోమవారం నటుడు రానా ఇడి విచారణకు హాజరుకానున్నారు. నటులు, యాంకర్లు, సోషల్ మీడియా ఇన్ఫ్యూయెన్సర్లు, టీవీ హోస్ట్‌లతో సహా 29 మందిపై అక్రమ బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహించినందుకు ఇడి కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసు జంగ్లీ రమ్మీ, ఎ23, జీట్‌విన్, పారిమ్యాచ్, టోటస్365 వంటి ప్లాట్ ఫామ్‌లకు చెల్లించిన ప్రమోషన్లపై నమోదైంది. 1867 పబ్లిక్ జూదం చట్టం కింద పంజాగుట్ట, మియాపూర్, సైబరాబాద్, సూర్యాపేటలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలలో ఐదు వేరువేరు ఎఫ్ఐఆర్‌ను నమోయ్యాయి. ఈ కేసులో మనీలాండరింగ్ జరిగిందనే కోణంలో ఇడి అధికారులు దృష్టి సారించారు.

# రాజకీయ చరిత్రలో ఒక వెలుగు వెలిగిన దామన్న

**ఐఎన్టియుసి జనరల్ సెక్రటరీ నాగన్న గౌడ్, జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ**

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూర్యాపేట జిల్లా ఇన్చార్జ్ రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి గత కొంతకాలంగా అస్వస్థతగా ఉండడంతో తుంగతుర్తి లోని ఆయన నివాసంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఐఎన్టీయూసీ జనరల్ సెక్రెటరీ నాగన్న గౌడ్,జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని ప్రగతి పథంలో నడిపించి,కాంగ్రెస్ పార్టీ అంటేనే దామోదర్ రెడ్డిగా గుర్తింపు తెచ్చుకున్న గొప్ప నాయకుడు అని అన్నారు.ఐదు దశాబ్దాలకు పైగా తుంగతుర్తి నియోజకవర్గానికి బ్రాండ్ అంబాసిడర్ నిలిచిన వ్యక్తి దామోదర్ రెడ్డి.ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎన్టీఆర్ కాలంలో 1994 లో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వనప్పటికీ ఇండిపెండెంట్గా గెలిచిన వ్యక్తి దామోదర్ రెడ్డి.దామోదర్ రెడ్డి ఆరోగ్యం త్వరగా కోలుకొని ప్రజలకు సేవలు అందించాలని కోరారు.ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి ఐఎన్టియుసి కి తన ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శివరాత్రి గోపి, ఆలకుంట్ల శ్రీను,ఆలకుంట్ల వెంకన్న, కొడిదల రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# లాభాల ప్రకటన ఆలస్యంపై గుర్తింపు సంఘం వైఖరి తెలపాలి

**ప్రతిపక్షంగా విమర్శించడం కాదు... బాధ్యతను గుర్తు చేస్తున్నాం**

**ఎస్సిఈయు నాయకులు ఎస్ వెంకటస్వామి, అల్లి రాజేందర్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



సింగరేణి యాజమాన్యం ఆగస్టు మాసం వచ్చిన ఇంకా గత ఆర్థిక సమస్య 2024-25 లో సింగరేణికి వచ్చిన లాభాలు ప్రకటించకుండా ఉండే వైఖరి సరికాదని, గుర్తింపు సంఘం ఏఐటియుసి ఈ విషయంలో మిన్నకుండటం సరైనది కాదని, వెంటనే లాభాలు కార్మికులకు తెలియజేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు డిమాండ్ చేశారు. జిల్లాలోని రామకృష్ణాపూర్ లోని యూనియన్ కార్యాలయంలో యూనియన్ ఏరియా ఉపాధ్యక్షుడు వడ్లకొండ ఐలయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఏరియా ముఖ్య కార్యకర్తలకు సేఫ్టీ తో పాటు ఇతర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ వెంకట్ స్వామి, అల్లి రాజేందర్ లు మాట్లాడుతూ, తాము గతంలో జూలైలోనే కార్మికులకు లాభాల వాటా ఇప్పిచ్చామని గొప్పలు చెప్పే గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి నేటి నాయకులు ఆగస్టు వచ్చిన లాభాలు ప్రకటించకుండా ఉన్న యాజమాన్యాంపై ఒత్తిడి తేకుండా మిన్నకుండటం వెనక ఆంతర్యమేమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం లాభాలు ప్రకటించిన తీరుపై కార్మికులు గుర్రుగా ఉన్నారని, ఈసారి అలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని, క్రింది స్థాయి గెలిచిన సంఘం నాయకులు కార్మికులకు ఏమి చెప్పాలో తెలియక సతమవుతున్నారన్న సంగతి తెలుసుకోవాలని సూచించారు. ఇటీవల గుర్తింపు సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యాజమాన్యాన్ని కలిసి స్ట్రక్చరల్ సమావేశాలపై ఉత్తర్వులు ఇవ్వమని అడిగామంటున్నారే తప్ప లాభాలపై ప్రకటన చేయమని ఒత్తిడి చేయకపోవడం సరికాదన్నారు. ప్రతిపక్షాలుగా సేఫ్టీ కమిటీలపై ప్రశ్నిస్తే యువతకు ప్రాధాన్యం ఇవ్వద్దంటున్నారంటూ తప్పుడు మాటలు మాట్లాడే నాయకులు స్ట్రక్చరల్ సమావేశాల్లో ఎందుకు యువతకు ప్రాధాన్యత కల్పించ లేకపోయారో చెప్పాలని, సేఫ్టీ కమిటీలలో అనుభవజ్ఞులు ఉన్నప్పుడే వారి అనుభవంతో ప్రమాదాలు జరగకుండా యాజమాన్యానికి సూచనలు ఇచ్చే అవకాశం ఉన్నదన్న సంగతి తెలుసుకోవాలని తెలిపారు. గతంలో గుడి పేరు మీద చందాలు రికవరీ చేసుకున్న చరిత్ర వారికి ఉన్నదనీ, మమ్మల్ని కార్మికులు స్వచ్ఛందంగా ఆదరిస్తారని, ఏరియాలో సిఐటియు ఎదుగుదలను ఓర్వలేక చేసే నాయకులు తమ వెనుక ఏమి మాట్లాడుకుంటున్నారో తెలుసుకోవాలని హితవు పలికారు. ప్రతిపక్షాలుగా ఏఐటియుసి ఇచ్చిన ఎన్నికల హామీలను ఎప్పటికప్పుడు గుర్తు చేస్తూనే వారిపై ఒత్తిడి తెస్తామని, అందులో భాగంగానే ఇటీవల కమిటీలపై ఒత్తిడి చేస్తే తప్పని పరిస్థితుల్లో యాజమాన్యాన్ని మీరు అడిగిన సంగతి గుర్తుంచుకోవాలన్నారు. సంవత్సరంన్నర గడిచిన ఇప్పటికి మేనిఫెస్టో హామీలు అమలు చేయలేక పోతున్నారు న్నారని ఆరోపించారు. స్వయానా ఏఐటియుసి అధ్యక్షులు బాట బూట్ల విషయం మాటలకే పరిమితమైంది తప్ప ఇప్పటివరకు వేరే కంపెనీ బూట్లు ఇస్తున్న పట్టించుకోవడంలేదని, నాణ్యమైన రక్షణ పరికరాలు కావాలని అడుగుతున్నామని అంటూ ఇంకెంతకాలం గడుపుతారని ప్రశ్నించారు. బూర్జువ యూనియన్ల వలె కాకుండా వామపక్ష యూనియన్ గా కార్మిక సమస్యలపై నిక్కచ్చిగా యాజమాన్యంతో పోరాడాలని, ఓడిన సంఘాలను విమర్శించడం కాదన్నా సంగతి గుర్తు ఎరగాలని సూచించారు. కార్మికుల్లో ఏఐటీయూసీ ప్రభావం తగ్గుతున్నదని, తోటి సోదర సంఘంగా మీ బాధ్యతను ఎల్లవేళలా గుర్తు చేస్తూ, మీ చేత పనిచేయడానికి సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు వడ్లకొండ ఐలయ్య, అలవాల సంజీవ్, జోరుక వెంకటేష్, వివిధ గనుల ముఖ్య నాయకులు జడల ప్రవీణ్, ఆగిడి రాజ్ కుమార్, నాగవెల్లి శ్రీధర్, ధనిశెట్టి సురేష్, బద్రి ఆదర్శ్, లింగాల రమేష్, మాహమ్మద్ తాజుద్దీన్, నాగరాజు లు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (11-08-2025)_times of varha main (13-2).qxd 8/11/2025 4:37 AM Page 3

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
11-08-2025


# రాజేందర్ సింగ్ జన్మదినం సందర్భంగా మహా అన్నదానం

## బెల్లంపల్లి పట్టణంలో పలుచోట్ల ఆహారం పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



తెలంగాణ కళాశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ డిఎస్ఆర్ రాజేందర్ సింగ్ జన్మదినం సందర్భంగా జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం రాజేందర్ సింగ్ కుటుంబీకులు రామ్ సింగ్, సరోజిని, సునీత, రష్మీ, రచన, రఘువీర్ సింగ్, అరుణ, రాజ్ కుమార్, సుమన్, రుద్రాన్స్ రాకేష్, నేహా, రాధిక, రూపేష్, ఆద్య ఇచ్చిన ఆర్థిక సహకారంతో సాయి భోజన్ అన్నదానం, పండ్లు పంపిణీ చేయడం జరిగిందని సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు చోట్ల యాచకులకు,మానసిక వికలాంగులకు, వృద్ధులకు, అనాథలకు, రోగులకు, పేదవారికి, అన్నార్తులకు అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు, ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి మాట్లాడుతూ, డాక్టర్ డిఎస్ఆర్ రాజేందర్ సింగ్ తెలంగాణ కళాశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ గా ప్రస్తుతం సేవలు అందిస్తున్నారని, ఆయన ఉన్నత విద్యావేత్తగాను, ఉన్నతాధికారి హోదాలోనూ అన్ని వర్గాల వారికి అండగా ఉంటున్నా రని కొనియాడారు. ముఖ్యంగా పేద విద్యార్థులకు ఎంతో సహాయకారిగా ఉంటున్నారని తెలిపారు. అదేవిధంగా కళా శాల విద్యాశాఖ పరిధిలో పనిచేసే అన్ని రకాల అధ్యాపకులకు అన్ని రకాలుగా సహాయ, సహకారాలు అందిస్తున్నారన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి పేరు మీద అన్నదానం చేయడం ఆనందంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. సేవ ట్రస్ట్ తో ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం, అన్నదానంతో తృప్తి పరుద్దామని సేవే లక్ష్యం, సేవే మార్గంగా, మానవసేవే మాధవసేవ అనే ఉద్దేశంతో ట్రస్ట్ కొనసాగు తుందని తెలిపారు. ట్రస్టు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించవలసిన దాతలు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ట్రస్ట్ ఫౌండర్లు 9959269975, 9949041595 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సేవా ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్ ట్రస్ట్ సభ్యులు, పోతరాజుల తిరుపతి , భీమన్న, జాయ్ సేవకులు పాల్గొన్నారు.

# పస్తాలలో బోనమెత్తిన ఆడపడుచులు

## ఘనంగా ముత్యాలమ్మకు బోనాలు

## పిల్లా పాపలను ఆయుర్ ఆరోగ్యాలతో చల్లంగా చూడాలని మొక్కులు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



సూర్యాపేట జిల్లా నాగారం మండలం పస్తాల గ్రామంలో ఘనంగా ముత్యాలమ్మ కు బోనాల అర్పించిన గ్రామవాసులు. ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో అమ్మవారికి బోనాలు చేస్తూ తమ పిల్లా పాపలకు అమ్మవారు సోగకుండ బోనం పూజించి భక్తిశ్రద్ధలతో ఆడపడుచులు కొత్త బట్టలతో ముస్తాబయి, గ్రామ దేవత అయిన సవార్ లచ్చమ్మ తల్లి చుట్టూ,ముత్యాలమ్మ తల్లి చుట్టూ, మూడు రౌండ్లు బోనమెత్తి ప్రదర్శనలు చేసి మా కుటుంబాలను చల్లగా దీవించు తల్లి అని మొక్కుబడి చెల్లించుకున్న గ్రామవాసులు.

# ఘనంగా ముత్యాలమ్మ, మారెమ్మ బోనాలు, బండ్ల పండుగ

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం



నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట, పస్తాల, ఫణిగిరి, పసునూరులో అంగరంగ వైభవంగా ముత్యాలమ్మ, మారెమ్మ తల్లి బోనాల పండుగ ప్రజలంతా సమిష్టి ఐక్యతతో అమ్మల గన్న అమ్మ, ఊర వేయిగండ్ల ముత్యాలమ్మ, కోరి మొక్కితే కొంగుబంగారంగా అభయమిచ్చే తల్లి ముత్యాలమ్మకు, మారెమ్మకు బోనాలతో, నైవేద్యాలతో కల్లు కావల్లతో, ఊరునంత చల్లంగా చూడమని, పిల్లజెల్లలకు అమ్మ తల్లి కాకుండా చల్లని తల్లి దీవెనలతో పిల్లాపాపలతో సుఖ సంతోషాలతో మళ్లీ శ్రావణమాసం వచ్చే వరకు అష్టారోగ్యాలతో ముత్యాలమ్మ, మారమ్మ తల్లి కాపాడాలని, బోనాలు ఎత్తుకొని, డప్పుల దరువుల వాయిద్యాలతో ఎడ్లబండ్లు, ట్రాక్టర్ లు, శివసత్తుల ఆటలతో కొబ్బరికాయలతో, పసుపు కుంకుమలతో, గ్రామ ప్రజల బోనాలను అమ్మవారికి సమర్పించిప్రత్యేక పూజలు చేశారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నాగారం ఎస్సై ఐలయ్య ప్రశాంతత వాతావరణాన్ని కల్పించారు. ఈ కార్యక్రమం లో ఆయా గ్రామాల మాజీ సర్పంచ్ , ఎంపీటీసీ లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లు అడ్డుకుంటున్న బిజెపి నేతలు రాజీనామా చేయాలి

## బీసీ రిజర్వేషన్లకు మతరంగు పూస్తున్న బిజెపికి బుద్ధి చెబుదాం

## సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



బీసీ రిజర్వేషన్లు అడ్డుకుంటున్న బీజేపీకి చెందిన 8 మంది ఎంపీలు,ఎమ్మెల్యేలు,ఇద్దరు మంత్రులు రాజీనామా చెయ్యాలని, బీసీ రిజర్వేషన్లకు మతం రంగు పూస్తున్న బిజెపికి బుద్ధి చెబుతామని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి పిలుపునిచ్చారు. సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపులో ఆదివారం జిల్లా కేంద్రమైన మంచాల పట్టణంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలు ప్రజా సంఘాలు, నాయకులు మద్దతు తెలుపుతూ ధర్నా లో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సంకె రవి మాట్లాడుతూ, అనేక సంవత్సరాలుగా మేమెంతో మా వాటా అంతా కావాలని బీసీలు అనేక పోరాటాలు చేస్తూ వస్తున్నారని, తమకు చట్టబద్ధంగా దక్కాల్సిన హక్కులు, రిజర్వేషన్లు అమలు చెయ్యాలని డిమాండ్ చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ, అసెంబ్లీలో తీర్మానం చేసి, రాష్ట్ర గవర్నర్ కు పంపించడం,కేంద్ర ప్రభుత్వాన్ని రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి, చట్టబద్ధత కల్పించాలని కోరడం జరిగిందని గుర్తు చేశారు. బీజేపీ మోడీ ప్రభుత్వం రాష్ట్రంలోని దాని ఎనిమిది మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎమ్మెల్యేలు బీసీ రిజర్వేషన్ బిల్లును అమలు కాకుండా, చట్టబద్ధత రాకుండా మోడీ మొండి వైఖరినే ఇక్కడ అవలంబిస్తున్నారని ఆరోపించారు. పైగా బీసీ రిజర్వేషన్లకు మతం రంగు అది, బీసీలకు రిజర్వేషన్లు రాకుండా చేయడం కోసం కుట్రలు చేస్తూ మాట్లాడుతున్నారని విమర్శించారు. అణగారిన అట్టడుగు వర్గాలైనవారికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగం లోనే సమాన హక్కుల కల్పించడం జరిగిందని, వాటిని అమలు జరపడానికి బీజేపీకి దాని ప్రభుత్వానికి,నాయకులకు వచ్చిన ఇబ్బందులు ఏమిటి అని ప్రశ్నించారు. మనుధర్మ శాస్త్రం ప్రకారం బీసీలు శూద్రులతో సమానమని చెబుతున్న బిజెపికి తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు గజ్జెల్లి వెంకటయ్య,బీసీ మేధావుల ఫోరం నాయకులు కనుకుంట్ల మల్లన్న, సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, రజక సంఘం జిల్లా కార్యదర్శి పాయిరాల రాములు,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మేడిపల్లి రాజు,ప్రేమ్ కుమార్,సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్,శ్రామిక మహిళ జిల్లా నాయకురాలు దాసరి రాజేశ్వరి,ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకురాలు రత్నవేని, ఇతర సామాజిక సంఘాల నాయకులు కాసిపేట రాజేశం,రామ్ చందర్, వెంకన్న,నిర్మల,పెద్ద లచ్చన్న,చందర్,రాజేందర్ ఎస్సిఈయు నాయకులు సుధాకర్,చంద్రశేఖర్,బైరి రమేష్,ప్రవీణ్ లు పాల్గొన్నారు.

# శ్యాం నాయక్‌కు ఎమ్మెల్యే కోవ లక్ష్మి క్షమాపణ చెప్పాలి

## నిర్మల్ జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ చైర్మన్ బాణావత్ గోవింద నాయక్

టైమ్స్ ఆఫ్ వార్త - నిర్మల్



ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్యామ్ నాయక్ కు వెంటనే క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా ఎస్టి సెల్ చైర్మన్ బాణావత్ గోవింద నాయక్ ఆదివారం ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆసిఫాబాద్ కొమరం భీం జిల్లాలో ప్రభుత్వ నిర్వహించిన కార్యక్రమంలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి నియోజ కవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ అజ్మీర శ్యాం నాయక్ ను అవమానించిన తీరు గమనించినట్లయితే ఒక గిరిజన ఎమ్మెల్యే అయి ఉండి, తెలంగాణ ప్రభుత్వం ఆదివాసీల లంబాడి గిరిజనుల కోసం చేస్తున్న అభివృద్ధిని చూడలేక, దొరల పార్టీలో పనిచేసి దొరల లాగా ప్రవర్తించడం అలవాటయి పోయిందని విమర్శించారు. ప్రజా ప్రభుత్వంలో ఒక సామాన్య కార్యకర్తగా ప్రజల కోసం ప్రశ్నించినందుకు శ్యామ్ నాయక్‌ను ప్రభుత్వ అధికారుల ముందు అవమానించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. వెంటనే శ్యాం నాయక్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి క్షమాపణ చెప్పకపోతే ఎమ్మెల్యే పై చట్టపరమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

# బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలి

## సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్




తెలంగాణ రాష్ట్రంలోని ఉన్న జనాభా ప్రాతిపదిక ప్రకారం బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్లు అమలు చేయాలని ఆదివారం మండల కేంద్రంలోని బోస్ బొమ్మ సెంటర్లో బోనకల్ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు మహిళా సంఘం మండల కార్యదర్శి జొన్నలగడ్డ సునిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఖమ్మం జిల్లా రాజకీయ విద్యా విభాగం నాయకులు పల్లా కొండలరావు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని చిత్తశుద్ధి ఏ బూర్జువా పార్టీలకు లేదని, ప్రస్తుతం ఓట్ల రాజకీయాలు నడుస్తున్నాయని ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి భారీ రెగ్గింగ్ కి పాల్పడిందని రాహుల్ గాంధీ ఈ విషయాన్ని బయటపెట్టారని దీనిపై కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సమగ్ర విచారణ చేపట్టాలని అన్నారు. సిపిఎం మధిర డివిజన్ కమిటీ సభ్యులు తెల్లాకుల శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సంవత్సరం పాటు కుల గణన పేరుతో సమగ్ర సర్వే చేసిందని ఆ సర్వేలో బీసీలు 56%, ఎస్సీలు 17%, ఎస్టీలు 10%, ఓసీలు 10%, నాది ఏ కులము కాదని 3% మంది ఉన్నారని. దీని ప్రకారం బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీలో బిల్లు ప్రవేశ పెట్టగా అన్ని పార్టీలు మద్దతిచ్చాయని కానీ గవర్నర్ వద్దకు పంపిన ఆర్డినెన్సు గవర్నర్ రాష్ట్రపతి వద్దకు పంపగా బిజెపి ప్రభుత్వం బిసి రిజర్వేషన్లలో ముస్లిమ్స్ ని తొలగించాలని బిల్లు పాస్ కాకుండా నిలిపి వేసిందని, బిజెపి పాలిత రాష్ట్రాలైన గుజరాత్, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో ముస్లిమ్స్ ని బీసీలుగానే పరిగణిస్తున్నారని బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఒక న్యాయం తెలంగాణలో మరొక న్యాయంగా కేంద్ర ప్రభుత్వం విభజించి పాలిస్తున్నదని దుయ్యబట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో బంధం శ్రీనివాసరావు, గుగులోతు నరేష్, దొండపాటి సత్యనారాయణ, కూచిపూడి మురళి, నోముల పుల్లయ్య, పిల్లలమర్రి వెంకట అప్పారావు, చలమల హరి కిషన్ రావు, బొప్పాల రమేష్, బోయినపల్లి వీరబాబు, బూర్గుల అప్పచారి, చేపూరి వెంకటేశ్వర్లు, కుక్కల కోటేశ్వరరావు, ఏసుపోగు బాబు, బత్తినేని రాంబాబు, కంసాని సూర్యప్రకాశ్రావు, ఎస్.కె కాజా తదితరులు పాల్గొన్నారు

# కారు దిగి హస్తం గూటికి..

## వివిధ పార్టీల నుండి మల్లు నందిని విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క సమక్షంలో బ్రాహ్మణపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి మల్లు నందిని విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారు మడుపల్లి గోపి,మడుపల్లి సాయి, గుజ్జర్లపూడి లాజర్, జెర్రిపోతుల ఆదాం, తేరాల నాగరాజు చేరడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పెద్దప్రోలు సైదులు, ఉపాధ్యక్షులు తాటికొండ ఇశ్రాయేలు మరియు సొసైటీ వైస్ ప్రెసిడెంట్ గంగసాని రాఘవరావు, సొసైటీ డైరెక్టర్ తాటికొండ అచ్చయ్య, మాజీ సర్పంచ్ దామాల బాబు, గాదె నరోత్తమ రెడ్డి, ఈది అనిల్ కుమార్ నెహ్రూ, పెద్దప్రోలు మస్తాన్, వంగల వెంకటేశ్వర్లు, గుజ్జర్లపూడి వినయ్ ఇంకను కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# పిడిఎస్యూ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




జిల్లా కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యూ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్ర విద్య, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని పిడిఎస్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మార్క్స్ భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. గురుకులాలకు పక్కా భవనాలు నిర్మించి, ఫుడ్ పాయిజన్ ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి, ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ, డిఈఓ పోస్టులు భర్తీ చేయాలని, పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్ షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఉద్యమాలు నిర్వహించడానికి, భవిష్యత్ కార్యక్రమాలు నిర్మించడానికి జరపబోయే శిక్షణ తరగతులు విజయవంతానికై జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, విద్యాసంస్థలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి జగజంపుల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి డి శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షుడు పి సికిందర్, డి రాజ్ కుమార్, జిల్లా నాయకులు కార్తీక్, వంశీ శ్రావణ్ లు పాల్గొన్నారు.


# బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆవిర్భావ సభకు కదలిరండి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం భవనంలో ఆగస్టు 13న నిర్వహించు బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆవిర్భావ సభకు జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు, ప్రతినిధులు వేలాదిగా తరలిరావాలని జేఏసీ జిల్లా కన్వీనర్ ఏదునూరి రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆవిర్భావ సభ కరపత్రాలు, ఆహ్వాన పత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంచర్ల సదానందం, జిల్లా నాయకుడు జంగపల్లి రామస్వామి, నందిపాటి రాజు, జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# హెచ్పి పెట్రోల్ వినియోగదారులకు సిల్వర్ కాయిన్ లు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-




పట్టణంలోని హెచ్పి పెట్రోల్ వినియోగదారులకు లక్కీ డ్రా తో సిల్వర్ కాయిన్ లు అందజేయడం జరుగుతుందని పట్టణ హెచ్పి పెట్రోల్ బంక్ యజమాని కొంపల్లి రమేష్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని పెట్రోల్ బంక్ ఆవరణంలో గత నెల వినియోగదారులకు లక్కీ డ్రా తీసి, విజేతలు ప్రకటించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, హెచ్పి పెట్రోల్ బంక్ లో పెట్రోల్, డీజిల్ వినియోగం పెరగాలని, కస్టమర్లకు ప్రతినెలా లక్కీ డ్రాప్ తో మూడు సిల్వర్ కాయిన్లు, మరొక బహుమతిని అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ లక్కీ డ్రా మరో నెల పాటు నిర్వహించబడుతుందన్నారు. ద్విచక్ర వాహనాల యజమానులు, పెట్రోల్ ఆటో యజమానులు 300 రూపాయలు, పెట్రోల్ కారు యజమానులు 1500 రూపాయలు పెట్రోల్ పోయించుకున్నట్లయితే వారికి కూపన్ ఇవ్వడం జరుగుతుందని, నెల పూర్తయిన తర్వాత లక్కీ డ్రా తో విజేతలను ఎంపిక చేసి, వారికి సిల్వర్ కాయిన్ అందజేయడం జరుగుతుందని వివరించారు. ఈ అవకాశాన్ని పెట్రోల్ వినియోగదారులకు మరో నెల పాటు వినియోగించుకోవాలని కోరారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
11-08-2025


# 24 గంటల్లోనే దొంగతనం కేసును ఛేదించిన పోలీసులు

- నిందితుడిని అరెస్ట్, సొత్తు స్వాధీనం
- సీసీ కెమెరాల ప్రాముఖ్యతను చాటిచెప్పిన ఘటన
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దొంగతనం కేసును కేవలం 24 గంటల్లోనే ఛేదించి, నిందితుడిని చాకచక్యంగా పట్టుకుని, దొంగిలించబడిన పూర్తి సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ తెలిపారు. ఆదివారం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆగస్టు 8న రామకృష్ణాపూర్ లోని పద్మావతి కాలనీకి చెందిన మేకల రాజయ్య, తన నూతన గృహంలో కుటుంబ సభ్యులతో కలిసి వరలక్ష్మి వ్రతం జరుపుకొని, అదే రోజు తన నూతన ఇంట్లో రాత్రి నిద్రకు ఉపక్రమించగా, మరుసటి రోజు లేచి చూసే సరికి, బ్యాగులో ఉంచిన సుమారు 13 తులాల బంగారు ఆభరణాలు కనిపించలేదు. దీంతో వెంటనే బాధితుడు రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఎస్ఐ జి రాజశేఖర్ కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. కేసు యొక్క ప్రాముఖ్యతను గుర్తించిన రామగుండం పోలీస్ కమీషనర్ అంబార్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, మంచిర్యాల డీసీపీ ఏ భాస్కర్ ఉత్తర్వుల ప్రకారం, మరియు బెల్లంపల్లి ఏసీపీ ఏ రవికుమార్ ప్రత్యక్ష పర్యవేక్షణలో దర్యాప్తును ముమ్మరం చేశారు. మందమర్రి సీఐ కే శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ జి రాజశేఖర్, మందమర్రి ఎస్ఐ ఎస్ రాజశేఖర్, సీసీఎస్ ఎస్ఐ లు మధుసూదన్, లలిత లు తమ సిబ్బందితో కలిసి నాలుగు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి, ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా, దొంగతనం జరిగిన ప్రాంతంలోని సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించగా, ఒక వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఆగష్టు 10న అమ్మాగార్డెన్ ఏరియాలోని సీసీ ఫుటేజీని పరిశీలించగా, అదే వ్యక్తి అక్కడ కనిపించడంతో పోలీసులు వెంటనే ఆ ప్రాంతానికి చేరుకోగా, పోలీసులను చూసిన నిందితుడు పారిపోయేందుకు ప్రయత్నించడంతో, పోలీస్ బృందాలు అతడిని చాకచక్యంగా పట్టుకొని ,అతని వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేయగా, దొంగిలించబడిన బంగారు ఆభరణాలు లభ్యమయ్యాయి. విచారణలో నిందితుడు నేరం అంగీకరిస్తూ ఆగస్టు 09న పద్మావతి కాలనీలో దొంగతనం చేసినట్లు అంగీకరించాడు. దొంగిలించిన బంగారాన్ని అమ్మేందుకు వెళ్తుండగా పట్టుబడినట్లు తెలిపాడు. నిందితుడు మంచిర్యాల రాజీవ్ నగర్ చెందిన జాడి సురేష్ గుర్తించి అతనిపై కేసు నమోదు చేశామన్నారు. నిందితుడిపై గతంలో 05 కేసులు నమోదు అయ్యాయని తెలిపారు తెలిపారు. పోలీసులు నిందితుడి వద్ద నుండి పూర్తి సొత్తు అయిన 13 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని, కోర్టులో హాజరుపరిచి, రిమాండ్‌కు తరలించారు.

## ప్రతి ఇంటికి సీసీ కెమెరా తప్పనిసరి

## బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్




ఈ దొంగతనం కేసును ఇంత త్వరగా ఛేదించడంలో సీసీ కెమెరాల ఫుటేజ్ అత్యంత కీలక పాత్ర పోషించిందని తెలిపారు. నేరాల నియంత్రణలో, నేరస్తులను గుర్తించడంలో సీసీ కెమెరాలు పోలీసులకు ఎంతగానో సహాయపడతాయన్నారు. ప్రజలు తమ నివాస గృహాలు, వ్యాపార సంస్థల వద్ద తప్పనిసరిగా నాణ్యమైన సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇది మీ భద్రతకే కాక, సమాజ భద్రతకు సైతం దోహదపడుతుందని తెలిపారు. సీసీ కెమెరాలు దొంగలకు నిరోధకంగా పనిచేస్తాయని, నేరం జరిగినప్పుడు అమూల్యమైన సాక్ష్యంగా ఉపయోగపడతా యన్నారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి, తమ పరిసరాలను సురక్షితంగా మార్చుకోవాలని కోరారు. ఈసందర్భంగా కేసును 24 గంటల్లో ఛేదించి, అత్యంత ప్రతిభ కనబరిచిన మందమర్రి సీఐ కే శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ జి రాజశేఖర్, మందమర్రి ఎస్ఐ ఎస్ రాజశేఖర్, సీసీఎస్ ఎస్ఐ లు మధుసూదన్, లలిత, హెడ్ కానిస్టేబుళ్ళు హేమసుందర్, సత్తయ్య, సిబ్బంది జంగు, రాము,రాజేశ్వర్ రావు, వెంకటేష్, రాకేష్, మహేష్, సీసీఎస్ కానిస్టేబుళ్ళు సతీష్, శ్రీనివాస్ లను ఏసీపీ రవికుమార్ ప్రత్యేకంగా అభినందించి, రివార్డులు అందజేశారు.

# పౌరులకు రాజ్యాంగ విద్య అందించాలి

## సిపిఎం రాజకీయ విద్యా విభాగం సభ్యులు పల్లా కొండలరావు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



పౌరులందరికీ తరతమ స్థాయిలో రాజ్యాంగ విద్య అందించాలని సిపిఎం రాజకీయ విద్యా విభాగం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు పల్లా కొండలరావు తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో రాజ్యాంగ అధ్యయనం అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. పల్లా కొండలరావు మాట్లాడుతూ దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో రాజ్యాంగం గురించి విస్తృతంగా ప్రజలకు బోధించాలన్నారు. ప్రజలకు రాజ్యాంగం బోధించడమంటే ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షణ గావించడమేనన్నారు. ప్రజలకు చట్టాలపై అవగాహన పెరిగితే మెరుగైన సమాజ నిర్మాణం సాధ్యం అవుతుందని తెలిపారు. రాజ్యాంగంపై చర్చ ప్రయత్నపూర్వకంగా జరపాలన్నారు. రాజ్యాంగంపై ఎవరి వాదన ఎవరి, ఏ ప్రయోజనాలకోసమో అర్థం చేసుకోక పోతే మంచిచట్టాలు ప్రమాదంలో పడడం, చెడు చట్టాలు తీసుకురావడం జరుగుతుందన్నారు. రాజ్యాంగ విలువలను, అమలు తీరును, శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థల మధ్య సమన్వయాన్ని, అధికారాలను ప్రజలు అవసరం మేరకు అర్థం చేసుకోకపోతే రాజ్యాంగం అమలులో లోటుపాట్లు జరుగుతా యన్నారు. చిన్న చిన్న భాగాలుగా రాజ్యాంగాన్ని చర్చించి ప్రజలను చైతన్య పరచడానికి పార్టీలు, ప్రజాసంఘాలు, సంస్థలు, అభ్యుదయవాదులు కృషి చేయాలన్నారు. జొన్నలగడ్డ సునీత, బంధం శ్రీనివాసరావు, బూర్గుల అప్పాచారి, పి.వి.అప్పారావు, కుక్కల కోటేశ్వరరావు, గుగులోతు నరేష్, చలమల హరికిషన్ రావు, బొప్పాల రమేష్ , కూచిపూడి మురళీ, కంసాని సూర్యప్రకాశరావు, బత్తినేని రాంబాబు,ఏసుపోగు బాబు, దొండపాటి సత్యనారాయణ, బోయినపల్లి వీరబాబు, చేపూరి వెంకటేశ్వర్లు, నోముల పుల్లయ్య, బోయినపల్లి కొండ తదితరులు పాల్గొన్నారు.

# రావినూతలలో ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవం

## పాల్గొన్న గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గుగులోత్ పంతు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని రావినూతల గ్రామంలో తెలంగాణ గిరిజన సంఘం బోనకల్ మండలం కమిటీ ఆధ్వర్యంలో సాధు తండాలో గిరిజన సంఘం జెండాని గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గుగులోత్ పంతు నాయక్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గిరిజన సంఘం గ్రామ కార్యదర్శి బానోతు నాగేశ్వర అధ్యక్షతన జరిగిన సభలో గిరిజన సంఘం జిల్లా నాయకులు గుగులోతు నరేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించబోతున్నామని తెలిపారు. ఎస్టీలకు సంబంధించిన బ్యాక్లాగ్ పోస్టులు వెంటనే విడుదల చేయాలని ఐటీడీఏ ద్వారా గిరిజనులకి సబ్సిడీ రుణాలు ఇవ్వాలని, సబ్సిడీ పై వ్యవసాయ పరికరాలు ఇవ్వాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల నాయకులు ధరావత్ కృష్ణ ,గుగులో సైదులు, ధరావత్ బుజ్జి రాములు, మహిళా శాఖ కార్యదర్శి ధరావత్ సునీత తదితరులు పాల్గొన్నారు.

# బందెల పుట్టినరోజు వేడుక

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున పుట్టినరోజు వేడుకను జగన్నాధపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వారి నివాసంలో ఘనంగా కేక్ కట్ చేసి, శాలువా సత్కరించారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా మొదలై..భట్టి ముఖ్య అనుచరుడుగా, మండల కాంగ్రెస్ నాయకుల్లో ఒకరిగా ఉంటూ తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క- అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని గార్ల ప్రోత్సాహంతో మరియు మండల కాంగ్రెస్ నాయకులు సకారంతోమండలంలోని పలు అభివృద్ధి పథకాలల మరియు జగన్నాధపురం గ్రామ అభివృద్ధి కొరకు కృషి చేస్తూ ఎన్నో పథకాలను అందించి,ఇంకా గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని భట్టి గారు నందినిగార్ల ఆశీసులతో ఇంకా ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి, మధిర నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అనిల్ కుమార్ వేర్పుల, జగన్నాధపురం గ్రామ శాఖ అధ్యక్షులు అరువురి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు మండెపూడి కిషన్ రావు, తోటకూరి సైదేశ్వర రావు, తన్నీరు పుల్లారావు, సింగ్ కిషోర్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మెట్టల కృష్ణ, గంటెల కిరణ్, గమ్మిడి ప్రసాద్, వజ్రాల వెంకటేశ్వర్లు, గ్రామ ఉపాధ్యక్షుడు యర్రమల ప్రసాద్, అలవాల వెంకటేశ్వర్లు, దాసరి ఉపేందర్, కొత్తపల్లి నగేష్, కాశిమల గోపి కాశిమల రాజేష్, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# తిరుమల రావుకు నివాళులర్పించిన దండి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



భారత కమ్యూనిస్టు కొదమూరు కార్యకర్త అయినటువంటి నారు పోగు తిరుమలరావు మరణించినారు. వారి పార్థివ దేహం పై భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి దండి సురేష్ జండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి కార్యక్రమంలో నారపోగు తిరుమల్ రావు పాల్గొనేవారని పార్టీ గొప్ప కార్యకర్తను కోల్పోయిందని, ప్రతి మహాసభలో పాల్గొని ఎర్ర చొక్కా ధరించి కార్యకర్తలను ఉత్సాహపరిచే వారిని ఇలాంటి కార్యకర్తను కోల్పోవడం చాలా బాధాకరమని వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొండపర్తి గోవిందరావు , ఏపూరి రవీంద్రబాబు ,కూచిపూడి రవి, జిల్లా సమితి సభ్యులు అబ్బూరి మహేష్, నారు పోగు హేమ నాగార్జున, మాజీ సర్పంచ్ నక్కన బోయిన సుజాత కృష్ణ ,మండల నాయకులు దొబ్బల వెంగళరావు , కొల్లి సీతయ్య, నార పోగు వసంతరావు ,గ్రామ కార్యదర్శి నేరేడు గోవిందరావు, సహాయ కార్యదర్శి సేలం ఉపేందర్, నక్కన బోయిన శ్రీను, గ్రామ నాయకులు చిట్టి మొదల కొండలరావు , నారపోగు శ్రీను , నరపోగు బాబు, బల్లి హుస్సేన్, భాను కోటగిరి, చారి సేలం, రాధాకృష్ణ ,సేలం రమేష్ ,రేగళ్ల వెంకన్న ,చిట్టి మోదు శ్రీను, వాళ్ల గోపి తదితరులు.

# జాతీయ స్థాయిలో రాందేవ్ రావ్ ఆసుపత్రి క్రిటికల్ కేర్ నర్సుల ఘనవిజయం



## “మా సిబ్బంది సాధించిన ఈ విజయంతో ఆసుపత్రి ప్రతిష్ఠ మరింత పెరిగింది

## ఆసుపత్రి సీఈఓ డాక్టర్ యోబు.

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్‌పల్లి

రాందేవ్ రావ్ ఆసుపత్రి నర్సింగ్ సిబ్బంది జాతీయస్థాయిలో ప్రతిభ చాటారు. ఇండియన్ డిప్లొమా ఇన్ క్రిటికల్ కేర్ నర్సింగ్ (ఐడీసీసీఎన్) కోర్స్‌లో దేశవ్యాప్తంగా ప్రథమ పది స్థానాల్లో నిలిచి, హైదరాబాదు మొత్తం 12 మంది ఉత్తీర్ణులలో ముగ్గురు మన ఆసుపత్రి వారే కావడం గర్వకారణమని ఆసుపత్రి యాజమాన్యం ప్రకటించింది. ఈ కోర్స్‌లో లిలిపి. శోభా రాణి, ఆశా జ్యోతి, జి. రాణిలిలి విజయవంతంగా ఉత్తీర్ణులు అయ్యారు. మదర్ తెరెస్సా, ఫ్లోరెన్స్ నైటింగేల్‌లను ఆదర్శంగా తీసుకొని డాక్టర్ శ్రీనివాస్ సామవేదం (ఆల్ ఇండియా ప్రెసిడెంట్ క్రిటికల్ కేర్), డాక్టర్ స్మిత, డాక్టర్ ధృతి ఆధ్వర్యంలో అత్యున్నత ప్రమాణాలతో శిక్షణ అందించబడింది. దేశంలోనే మొదటి పది స్థానాల్లో రెండు ర్యాంకులు సాధించడం పట్ల యాజమాన్య ప్రతినిధులు విక్రందేవ్ రావ్, మీరా రావ్, ప్రశాంత్ రెడ్డి, అపర్ణ రావ్ లు అభినందనలు తెలిపారు. సేవారంగంలోనే కాకుండా వృత్తి విద్య, స్కిల్ డెవలప్మెంట్‌కు ప్రాధాన్యం ఇస్తున్నామని ఆసుపత్రి తెలిపింది. ఈ కోర్స్ పాస్ అయిన వారికి నెలకు 75,000 జీతం అందజేస్తున్నట్లు వెల్లడించారు. “మా సిబ్బంది సాధించిన ఈ విజయంతో ఆసుపత్రి ప్రతిష్ఠ మరింత పెరిగింది. భవిష్యత్తులో ఉన్నత శిక్షణలు పొందేలా ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తాము” అని ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కే. కామలాకర్, సీఈఓ ఎన్. యోబు తెలిపారు.

# శిల్పా బృందావనంలో వరద నీటి సమస్యను పరిష్కరిస్తాం

## కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



ఇటీవల కురిసిన భారీ వర్షాలతో 124 డివిజన్ పరిధిలోని శిల్పా బృందావనం లో వరద నీరు రోడ్లపై ప్రవహించడంతో సమస్యగా ఉందని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ జి.ఎచ్.ఎం.సి సిబ్బంది తో కలిసి సమస్యను పరిశీలించుచడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వర్షం వచ్చినప్పుడు శిల్పా బృందావనం లో వరద నీటి సమస్యను త్వరలో పరిష్కరిస్తామని అన్నారు. ఇప్పటికే వరద నీటి డ్రైనేజీ నిర్మాణం కొరకు నిధులు మంజూరై ఉన్నాయి కాబట్టి వెంటనే నిర్మాణ పనులు మొదలుపెట్టి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. డ్రైనేజీ నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో శ్రీనివాస్ రావు, నరసింహ రెడ్డి, మోజెస్, తదితరులు పాల్గొన్నారు...

# రాఖీతో రోడ్డు భద్రతా సందేశం.. రాఖీ కట్టిన ఎస్సై..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి పోలిసుల వినూత్న సందేశం.. దేశవ్యాప్తంగా రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నారు.ఈ నేపథ్యంలోనే ఎడపల్లి పోలీసులు వినూత్న తీరులో రక్షాబంధన్ నిర్వహించారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని చెబుతూ వినూత్న తీరులో వాహనదారులకు అవగాహన కల్పించారు.రాఖీ పండుగ సందర్భంగా ఎడపల్లి ఎస్సైరమ,పోలీసులు, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న ప్రజలకు రాఖీలు కట్టి, సోదరి ప్రేమతో మీప్రాణం మాకు ముఖ్యం అనే సందేశం అందించారు.ఈ మేరకు ఎడపల్లి పరిధిలో హెల్మెట్ ధరించని బైకర్లకు రాఖీలు కట్టి, స్వీట్లు అందించి ట్రాఫిక్ రూల్స్ పాటించాలని హితబోధ చేశారు.ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై అవగాహన, హెల్మెట్ ధరించే ప్రాముఖ్యత, ప్రమాదాల నివారణపై వారికి అవగాహన కల్పించారు. ప్రతి ప్రయాణంలో హెల్మెట్ మీ రక్షణ కవచం అని ఎడపల్లి ఎస్సైరమ ఈ సందర్భంగా తెలిపారు.రాఖీ బంధం మీకు సోదరి ప్రేమను గుర్తు చేస్తే,హెల్మెట్ మీకు ప్రాణ రక్షణను అందిస్తుందని తెలిపారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
11-08-2025
5

# "కాంగ్రెస్ కు కరప్షన్ గనిగా మారిన సింగరేణి"

- స్కామ్ లతో సింగరేణిని కాంగ్రెస్ నిర్వీర్యం చేస్తోంది
- దసరా తర్వాత సింగరేణి యాత్ర చేస్తాం
- హెచ్ఎంఎస్ తో కలిసి సింగరేణి జాగృతి పనిచేస్తుంది
- సింగరేణి కార్మికులకు 37 శాతం బోనస్ ప్రకటించాలి
- సింగరేణి కార్మికులకు ఆదాయపు పన్ను రద్దు చేయాలి
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, ఎమ్మెల్సీ కవిత చర్చలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణి కరప్షన్ గనిగా మారిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. ఉద్యోగ నియామకాలతో సహా అన్నింట్లో కాంగ్రెస్ పార్టీ అవినీతికి పాల్పడుతోందని ఆరోపించారు. జైపూర్ థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణ అంచనా వ్యయాలను రాత్రికి రాత్రే అమాంతం పెంచారని దుయ్యబట్టారు. సింగరేణిని కాపాడుకోవాలన్న ఉద్దేశంతో కేసీఆర్ సింగరేణిలో రాజకీయ అవినీతిని అంతం చేశారని, కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణిలో రాజకీయ అవినీతి పెరిగిందని స్పష్టం చేశారు. కాబట్టి సింగరేణి సంస్థ కేంద్ర విజిలెన్స్, సీబీఐ పరిధిలోకి వచ్చే విధంగా సంస్థ మారాలని అభిప్రాయపడ్డారు. కార్మికులకు భరోసా ఇవ్వడానికి త్వరలో సింగరేణి యాత్ర చేపడుతామని ప్రకటించారు. ప్రశ్నిస్తే ఉద్యోగాలను తీసేసే దౌర్భాగ్య పరిస్థితులు ఏర్పడ్డాయని, దానికి అడ్డుకట్టవేస్తామని తేల్చిచెప్పారు. ఆదివారం హైదరాబాదులోనే బంజారాహిల్స్ లో గల తెలంగాణ జాగృతి కార్యాలయంలో హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, ఎమ్మెల్సీ కవిత మధ్య కీలక చర్చలు జరిగాయి. తెలంగాణ జాగృతి అనుబంధ సంస్థ అయిన సింగరేణి జాగృతి, హెచ్ఎంఎస్ సంఘం కలిసి పనిచేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా కవిత విలేకరులతో మాట్లాడుతూ... సింగరేణి ప్రాంతం మినీ ఇండియాగా మారిందని తెలిపారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత సింగరేణిని కాపాడుకోవాలన్న కృతనిశ్చయంతో కేసీఆర్ ఎంతో కృషి చేశారని, ఇప్పుడు దాదాపు 40 వేల మంది ఉద్యోగులతో సింగరేణి కలకలలాడుతోందన్నారు. ఏటా ఐదు గనులు తెరిచినా కూడా 185 గనులు తెరిచేంత బొగ్గు నిల్వలు తెలంగాణ భూగర్భంలో ఉన్నాయని చెప్పారు. సింగరేణిలో అండర్ గ్రౌండ్ మ్యాన్యువల్ గనులను తెరవాలని డిమాండ్ చేశారు. ఓపెన్ కాస్ట్ మైనింగ్ వల్ల పెద్ద వాళ్లకే లాభమవుతుందని, పైగా కాలుష్యం తీవ్రమవుతోందన్నారు. సగటున ఒక్కో సింగరేణి కార్మికుడు రోజుకు ఆరు టన్నుల బొగ్గును ఉత్పత్తి చేస్తారని, అంటే ఒక్కో కార్మికుడు రోజుకు దాదాపు రూ.30 వేలను ప్రభుత్వానికి సంపాదించిపెడుతున్నారని వివరించారు. కానీ సింగరేణి కార్మికులు ప్రభుత్వం ఇచ్చేది చాలా తక్కువగా ఉంటుందని, పైగా జీతంపై ప్రధాని మోదీ ఆదాయపు పన్ను కూడా విధిస్తున్నారని మండిపడ్డారు. సింగరేణి ఉద్యోగులకు ఆదాయపు పన్ను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఇంటి నిర్మాణం కోసం కేసీఆర్ సింగరేణి కార్మికులకు రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలను ఇప్పించారని పేర్కొన్నారు. 22 వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులకు హైలెవల్ కమిటీ చేసిన సిఫారసుల మేరకు వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమం ప్రధాన ఎజెండాగా పెట్టుకొని పనిచేస్తామని తెలిపారు. కార్మికుల హక్కుల విషయంలో కాంగ్రెస్ మోసాలను ఎండగడుతామని స్పష్టం చేశారు. గత బోనస్ విషయంలో కార్మికులను కాంగ్రెస్ నయవంచన కు గురి చేసిందని, లాభాల్లో 33 శాతం వాటా బోనస్ గా ఇస్తున్నామని చెప్పి అసలు లాభాలనే తక్కువ చేసి చూపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి కార్మికులు ఏడాది దసరాకు బోనస్ గా లాభాల్లో 37 శాతం వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. హెచ్ఎంఎస్ కార్మిక సంస్థ సుభాష్ చంద్రబోస్ పెట్టిన సంస్థ అని, బ్రిటీష్ హయాంలో కార్మికుల కోసం పోరాడడానికి ఏర్పాటు చేసిన సంస్థ అని, అది ఇక్కడ స్వతంత్రంగా పనిచేస్తోందని వివరించారు. హెఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ అనేక కార్మిక ఉద్యమాలు చేపట్టారని, సింగరేణి కార్మికుల కోసం కొట్లాడి అధిక బోనస్ సాధించడంలో కీలక పాత్రపోషించారని కొనియాడారు. హెచ్ఎంఎస్ తో కలిసి సింగరేణి జాగృతి కలిసి పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ కలయిక భవిష్యత్తులో అన్ని వామపక్ష పార్టీల అనుబంధ సంఘాల ఐక్యతకు దారితీస్తుందని చెప్పారు. కాగా, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘానికి (టీబీజీకేఎస్) తాను గౌరవ అధ్యక్షురాలిగా ఉన్నానని, కాబట్టి క్షేత్రస్థాయిలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న ప్రతీ ఒక్కరు కలిసి పనిచేయాల్సిందేనని వివరించారు.

## సి.యం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే కృష్ణా రావు..

టైమ్స్ ఆఫ్ వార్త-కూకట్ పల్లి



కూకట్ పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఎమ్మేల్యే మాధవరం కృష్ణా రావు చేతుల మీదుగా కూకట్ పల్లి నియోజకవర్గం కే.పి.హెచ్ .బి కు చెందిన ముదునూరి విజయ లక్ష్మి భర్త ఎం.ఎస్.ఎన్.రాజు కు సి.యం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ: 2,,00,000 /- రూపాయల చెక్కును అందజేశారు..

## "ఎన్ వి ఆర్ బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ ఫెస్ట్"

### ప్రారంభించిన వడ్డేపల్లి రాజేశ్వర్ రావు..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కూకట్పల్లి జయానగర్ ఏ ఎం వై స్పోర్ట్స్ అరేనాలో "ఎన్ వి ఆర్ బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ ఫెస్ట్"ను వివేకానంద నగర్ 122 డివిజన్ బీజేపీ అధ్యక్షులు డా. ఎన్. వంశి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో స్థానిక యువతతో పాటు పలువురు క్రీడాభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్రావు హాజరై టోర్నమెంట్ను ప్రారంభించి ఆటగాళ్లను ఉత్సాహపరిచారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడల ద్వారా స్నేహభావం, ఐక్యత పెంపొందించడమే కాకుండా శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం కూడా లభిస్తుందని తెలిపారు.గెలుపోటములు సహజం అని వాటిని వ్యక్తిగతంగా తీసుకోవద్దని గెలిచిన వారినీ అభినందించాలి,ఓడిన వారిని గౌరవించాలని తెలిపారు, యువత క్రీడలలో చురుకుగా పాల్గొని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు దేశానికి గౌరవం తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు భాస్కర్ గౌడ్, గోపాల్ రావు,వేణు, రేపన్ రాజు,కృష్ణ , తదితరులు క్రీడాభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

## 13న ఇందిరమ్మ ఇళ్ల "మార్కింగ్ మహా మేళా"

### కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



ఈ నెల 13వ తేదీన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల "మార్కింగ్ మహా మేళా" నిర్వహించనున్నట్లు కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున ఇందిరమ్మ ఇళ్ళ మార్కింగ్ చేపట్టడం జరుగుతుందని అన్నారు.ప్రొసీడింగ్స్ పూర్తి అయి మార్కింగ్ చేసుకోలేకపోయిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు 13వ తేదీన మార్కింగ్ పూర్తి చేసి, ఇళ్ల నిర్మాణం ప్రారంభించేలా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 17,301మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, వాటిలో ఇప్పటికే 9486 ఇండ్లు గ్రౌండింగ్ జరిగాయని కలెక్టర్ వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ పొందిన లబ్ధిదారులు మార్కింగ్ మహా మేళాను పురస్కరించుకుని ఈ నెల 13వ తేదీన మార్కింగ్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

### కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



జిల్లాలో అర్హత కలిగిన కుటుంబాలు జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సూచించారు.అర్హత కలిగిన దరఖాస్తుదారులకు ఈ పథకం కింద రూ.20వేల ఆర్థిక సహాయం అందజేయబడుతుందని ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాథమిక జీవనాధారాన్ని కోల్పోయిన కుటుంబాలకు జాతీయ కుటుంబ ప్రయో జన పథకం (ఎన్ఎఫ్ బీ ఎస్) వర్తిస్తుందని అన్నారు. ప్రాథమిక జీవనాధార వ్యక్తి మరణించి నట్లయితే అతని వయస్సు 18 ఏళ్లు పైబడి, 60 ఏళ్ల లోపు ఉండాలని సూచించారు. అర్హులైన వారు మీ–సేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అర్హత కలిగిన కుటుంబాలు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని దూడ మృతి, కేసు నమోదు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నిజామాబాద్ జిల్లాలోని ఎడపల్లి మండలం, జాన్కంపేట్ గ్రామం వద్ద నిన్న ఓ విషాదకర సంఘటన చోటు చేసుకుంది. అతివేగంగాదూసుకొచ్చిన ఆర్టీసీ బస్సు ఢీకొని ఒక దూడ అక్కడికక్కడే మృతి చెందింది. గ్రామానికి చెందిన మహ్మద్ అబ్దుల్ హమీద్ అనే వ్యక్తికి చెందిన దూడ మేతకు వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. జాన్కంపేట్ పెట్రోల్ బంకు సమీపంలోకి రాగానే, బోధన్ నుండి నిజామాబాద్ వైపు అతివేగంగా వెళుతున్న ఏపీ 29 జడ్ 0592 నెంబర్ గల ఆర్టీసీ బస్సు దాన్ని బలంగా ఢీకొట్టింది. బస్సు వేగం ఎక్కువగా ఉండటంతో దూడ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది.ఈ ప్రమాదం గురించి తెలుసుకున్న దూడ యజమాని హమీద్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం,అతివేగమే ఈ ప్రమాదానికి కారణమని ఆయన ఆరోపించారు.దీనిపై ఎడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.హమీద్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రైతు భీమాకు దరఖాస్తు చేసుకోండి

### ఏవో పద్మ



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

కొత్తగా పట్టా పాస్బుక్ పొందిన రైతులకు రైతు భీమా పథకంలో చేరడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది. దీనికి దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ ఆగస్టు13 అని మాక్లూర్ మండల వ్యవసాయ అధికారిని పద్మ తెలియజేశారు. రైతులు తమ పట్టాదారు పాస్బుక్, ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డుతో పాటు పూర్తిగా నింపిన దరఖాస్తు ఫారాన్ని తమ క్లస్టర్లలోని అధికారులకు అందజేయాలని సూచించారు. రైతు భీమాలో ఇదివరకే ఉన్నవారు, నామినీని మార్చాలన్నా లేదా ఇతర వివరాలు సవరించాలన్నా ఆగస్టు 13లోపు తమ రైతు వేదికలలో సంప్రదించవచ్చని, ఇలా చేయడం వల్ల రైతు భీమాకు సంబంధించిన వివరాలు సరిగ్గా నమోదవుతాయని ఏవో తెలిపారు.రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, గడువులోపు దరఖాస్తులు లేదా మార్పులు చేసుకోవాలని ఆమే కోరారు. మరింత సమాచారం కోసం రైతులు తమ క్లస్టర్ అధికారిని లేదా రైతు వేదికను సంప్రదించవచ్చని, ఆధార్ కార్డు లో 18 సంవత్సరాలు నుండి 59 సంవత్సరాలు వయస్సు ఉన్న రైతులు మాత్రమే బీమా చేసుకోవాలని తెలిపారు.

## ఘనంగా పుంజాల శివశంకర్ 96వ జయంతి వేడుకలు..

### మున్నూరు కాపుల లెజెండ్ మేన్ ఆఫ్ బ్యాక్వర్డ్ క్లాసెస్ బీసీల మణిదీపం పుంజాల శివశంకర్..తెల్ల హరి కృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ఎక్కడో మారుమూల పల్లె మామిడిపల్లె, హైదరాబాద్ సంస్థానం లో పురుడు పోసుకున్న ఆణిముత్యం, పల్లె నుంచి పార్లమెంట్ లో అడుగిడిన బీసీల మణిదీపం పుంజాల శివశంకర్, చదువు కొనలేక (డబ్బులు లేక) రైల్వే ప్లాట్ ఫారం పై చిరుధాన్యాలు అమ్ముకుంటూ, షూస్ పాలిష్ చేసుకుంటూ స్వయంకృషితో న్యాయ శిక్షణ పూర్తి చేసుకుని అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రధాన న్యాయమూర్తిగా, కేంద్ర న్యాయశాఖ మంత్రిగా, సిక్కిం రాష్ట్ర గవర్నర్గా పలు హోదాల్లో ప్రజలకు చేరువగా సేవలందించిన అలాంటి న్యాయ శిఖరం 96వ జయంతి సందర్భంగా భాగ్యనగర్ కాలనీలో కూకట్ పల్లి విలేకరుల ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం పుంజాల శివశంకర్ చిత్రపటానికి పూలు పూలమాలు వేసి ఘన నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ, కూకట్ పల్లి విలేకరులు దాసరి రాహుల్ ప్రదీప్, బుల్లెట్ రవి, రాకేష్, రవీందర్, అర్జున్, శంకర్ నాయుడు, మారుతి సాగర్, శ్రీనివాస్, అనిల్ యాదవ్, వెంకట్, శంకర్ తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా తెల్ల హరికృష్ణ మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్ సృష్టికర్త, సేవలకు అపూర్వ గౌరవం పలుకుతూ, రాష్ట్ర ప్రభుత్వం నుండి కాంస్య విగ్రసానుకూల ప్రకటన ఇవ్వడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర మంత్రివర్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ కేంద్రంలో ముఖ్యమంత్రి సహాయనిధిచెకులను బాధితులకు కాంగ్రేస్ నాయకులు పంపిణీ చేశారు.బాధితులు రోగ్యం సరిగాలేక హాస్పిటల్ ఉండి చికిత్స తీసుకున్నారు వీరు ముఖ్యమంత్రి సహాయనిదికి, ఆర్మూర్ నియోజకవర్గం కాంగ్రేస్ పార్టీ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డికి విన్నవించగా ఆయన సహాయసహాయముతో బాధితులు రేస్మా బేగం కి 1,1000 రూ.లు అలాగే షేక్ అబ్దుల్ అసిఫ్ కి 16,500 రూ లు మంజూరు అయ్యాయి. వారికి లభించిన చెక్కులను నిజామాబాద్ మార్కెట్ కమిటి డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు అందించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు మాజీ సర్పంచ్ అన్నబోయినిరాజు,హలీం, స్వామి,పట్నమ్ సాయిలు, సూరినీడా అనీల్ పాల్గొన్నారు

## కల్దుర్కి భక్తుల పాదయాత్ర

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

శ్రావణమాసాన్ని పురస్కరించుకొని బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలో భక్తులు పాదయాత్ర చేపట్టారు.ప్రతి సంవత్సరం నిర్వహించే విధంగా ఆదివారం కల్దుర్కి గ్రామం నుండి మల్లారం గుట్ట వరకు పాదయాత్రను చేపట్టారు. ఈ పాదయాత్రలో భక్తులు భక్తి శ్రద్ధలతో భజన కీర్తనాలతో కాలినడకన భక్తులు బయలు దేరారు. కలినడకాగా వెళ్ళే భక్తులకు రాజన్న చౌరస్తా వద్ద మేడిపాటి ప్రకాశ్ రెడ్డి భక్తులకు అల్పాహారం అందించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షుడు మనోహర్,వీడిసి చైర్మన్ గంగాధర్,మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్,మాజీ ఎంపిటిసి లక్ష్మి రాజన్న ,ప్రకాశ్ పటేల్ ,గ్రామ పెద్దలు రామ్ జి ,భాస్కర్ రెడ్డి ,మొగులయ్య, దిగంబర్ గురూజీ ,శివ ,అశోక్ ,బాలు పాల్గొన్నారు.



## ట్విన్ సిటీస్ సెంట్రింగ్ యూనియన్ నూతన కార్యవర్గం..

### అభినందించిన మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



ట్విన్ సిటీస్ సెంట్రింగ్ యూనియన్ అసోసియేషన్ – కూకట్ పల్లి శాఖ నూతన కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా, యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ హాజరై నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన సెంట్రింగ్ యూనియన్ కార్యవర్గం కార్మికులకు ఏ సమస్య వచ్చినా అండగా నిలవాలని, అవసరమైనప్పుడు తనను సంప్రదిస్తే తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుకారాం, యూనియన్ అధ్యక్షుడు సత్యం, నారాయణ, ఫాల్గుణ రావు,తేజ, లక్ష్మీ నారాయణ, నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
11-08-2025
6

# బీసీ రిజర్వేషన్‌లకు కాంగ్రెస్, బీజేపీలు వ్యతిరేకం

**దేశంలో 43 ఏండ్ల పాటు బీసీ లకు రిజర్వేషన్ లు అమలు కాకుండా అడ్డుకున్న కాంగ్రెస్, బీజేపీ**

**బీఎస్పీ ద్వారానే బహుజనులకు రాజ్యాధికారం సాధ్యం**

**బీఎస్పీ సెంట్రల్ స్టేట్ కోఆర్డినేటర్ అడ్వకేట్ నిషాని రామచంద్రం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




దేశంలో రాష్ట్రములో బీసీ రిజర్వేషన్లకు కాంగ్రెస్ బీజేపీ లు వ్యతిరేకం అని, 43 ఏండ్లపాటు దేశం లో బీసీలకు రిజర్వేషన్ లు అమలు కాకుండా కాంగ్రెస్, బీజేపీలు కుట్ర చేశాయని బీఎస్పీ సెంట్రల్ స్టేట్ కో ఆర్డినేటర్ అడ్వకేట్ నిషాని రామచంద్రం అన్నారు. నిజామాబాదు జిల్లా కేంద్రం లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాట్లు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడరు. బీఎస్పీ ద్వారా మాత్రమే బహుజనులకు రాజ్యాధికారం సాధ్యమని బీఎస్పీ సెంట్రల్ స్టేట్ కో ఆర్డినేటర్ అడ్వకేట్ నిషాని రామచంద్రం అన్నారు. ఈ రోజు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి సమీక్షలో ముఖ్య అతిథిగా హాజరైనారు. నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఇందులో భాగంగా మహాపురుషుల చిత్ర పటాలకు పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అసెంబ్లీల వారీగా రివ్యూ చేశారు. ప్రతి అసెంబ్లీ నుండి హాజరైన వారు వారి వారి రిపోర్ట్ ఇచ్చారు. అనంతరం అయన మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ పోరాటం వల్ల బహుజనులకు హక్కులు లభించాయి అన్నారు. రాష్ట్రము లో బీసీ కుల గణన చేసి 56% బీసీల జనాభా అని చెప్పి 42% రిజర్వేషన్ లు ప్రకటించిన ముక్యమంత్రికి బీసీ రిజర్వేషన్ ల పట్ల చిత్త శుద్ధి లేదన్నారు. నాడు బీఎస్పీ పోరాటం పోరాటం వలన మండల్ కమిషన్ అమలు అయిందని అన్నారు. మండల్ కమిషన్ ని అడ్డుకోవడానికి బీజేపీ ఏబీవీపీ విద్యార్థులకు నిప్పు పెట్టి బీసీ రిజర్వేషన్ వ్యతిరేక ఆందోళన చేసిందని గుర్తు చేశారు. బీజేపీ రాజ్యాంగ రద్దు కోసం కుట్ర చేస్తుందని అన్నారు. రాజ్యాంగ రక్షణ కోసం బహుజనులకు రాజ్యాధికారం కోసం ప్రజలు అందరూ బెహన్ జీ మాయావతి నాయకత్వంలో పని చేయాలని అన్నారు. బీసీ లకు చట్ట సభల్లో రిజర్వేషన్ లు కల్పించాలని, దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని, బీసీ లకు స్థానిక సంస్థల్లో జనాభా దమాషా న రిజర్వేషన్ లు కల్పించాలని అయన డిమాండ్ చేశారు. బీఎస్పీని గ్రామ స్థాయి లో బలోపేతం చేసి, కమిటీ లలో యువకులకు బీసీ లకు బీఎస్పీ వల్లనే రాజ్యాంగం రక్షించబడుతుందని అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ మాట్లాడుతూ బహుజనులు రాజ్యాధికారం సాధించక పోతే శాశ్వత బానిసలుగా మారిపోతారని అన్నారు. పార్టీని బూత్ కమిటీ ల వరకు నిర్మించాలని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి గైని గంగాధర్, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు నీరడి ఈశ్వర్, జిల్లా అధ్యక్షుడు సింగిడి పాండు, అసెంబ్లీ ఇంచార్జిలు నీరడి రవి, యన్. శంకర్, యన్. లక్ష్మణ్, అసెంబ్లీ నాయకులు, సెక్టార్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## "అన్ని రంగాల్లో ఈడబ్ల్యూఎస్ అమలు చేయాలి"

**ఓసి సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఈ డబ్ల్యూ ఎస్ ను అన్ని రంగాల్లో అమలు చేయాలని ఓసి సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం నిజామాబాద్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అగ్రవర్ణాల పేదల బతుకులు మారేదెప్పుడు, ప్రభుత్వాలు మారిన మా అగ్రవర్ణ పేదల బతుకులు మరలే, పేరుకే గొప్పగా పిలవబడే జాతులు అగ్రవర్ణ ప్రజలు, మా పరిస్థితి రోజు రోజుకు అన్ని రకాలుగా దిగజారిపోతోందని అన్యాయం అయిపోతున్న బతుకులు మావి అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోజుల్లో మా అగ్రవర్ణాల ప్రజలకు అడుగడుగున అవమానాలు అన్యాయాలు తప్ప మాకు ఓరిగింది ఏమి లేదన్నారు. రిజర్వేషన్ లేక ఉద్యోగం ఉపాధి అవకాశాలు లేక మా యువతి యువకులు బతుకులు ఆగం అవుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఈడబ్ల్యూఎస్ కూడా రాష్ట్రంలో పూర్తి స్థాయిలో అన్ని ప్రభుత్వ రంగ ఉద్యగాలలో రిజర్వేషన్ ను పాటించటం లేదన్నారు. కింది స్థాయిలో కూడా ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ ఇవ్వడంలో చాలా జాప్యం జరుగుతున్నదన్నారు. అసలు రాష్ట్రంలో దేశంలో అగ్రవర్ణాలు ఉన్నట్టా లేనట్టా ఈ ప్రభుత్వాలు నిర్ణయం చేయాలన్నారు. ఉంటే మాకోసం ఇప్పటివరకు అగ్రవర్ణాల పేదల కోసం ఏం చేశాయో, ఇక ముందు ఏం చేస్తారో చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓసి సంఘం నాయకులు బ్రాహ్మణ సంఘం స్టేట్ వర్కింగ్ ప్రసిడెంట్ కొలవి అనిల్ కుమార్, అశోక్, కోవూరి జగన్, ఆర్. యుగంధర్, జోషి, క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

## గాండ్ల సంఘం సేవా కార్యక్రమాల ద్వారా మార్గదర్శిగా నిలవాలి

**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



గాండ్ల సంఘం తమ సేవా కార్యక్రమాల ద్వారా మంచి మార్గదర్శిగా నిలవాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సిర్నాపల్లి గడి గాండ్ల పట్టణ సంఘం ప్రమాణ స్వీకారోత్సవానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఇందూర్ పట్టణ గాండ్ల సంఘం రాష్ట్రంలో ఆదర్శంగా నిలిచేవిదంగా ఐక్యమత్యంతో అంచలంచెలుగా ఎదుగుతుందని అభినందించారు. సంఘాల ద్వారా సామాజిక సమైక్యత పెంపొందుతుందని, గాండ్ల సంఘం తన సేవా కార్యక్రమాల ద్వారా మంచి మార్గదర్శిగా నిలవాలని ఆశిస్తున్నామన్నారు. గాండ్ల సంఘం అభివృద్ధికి, నూతన కమిటీకి నా పూర్తి మద్దతు ఉంటుందన్నారు. అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గాన్ని తన చేతుల మీదుగా ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు నాగరాజు, బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, కాంగ్రెస్ నాయకులు, నరాల రత్నాకర్, రాంభూపాల్, గాండ్ల సంఘం కార్యవర్గం ఉపాధ్యక్షులు ఆసోల్ల రాజేంద్ర, గోపి, సెక్రటరీ కాసర్ల మోహన్, జాయింట్ సెక్రెటరీ సాయన్న, క్యాషియర్ హనుమండ్లు, గాండ్ల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాఖి పండుగ జరుపుకోవడం మన సోదర భావానికి నిదర్శం


**అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



సోదరాభావానికి ప్రతీకగా దేశం అంతట రాఖి పండుగ జరుపుకోవడం మన సోదర భావానికి నిదర్శం అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గొప్ప అన్నారు. రాఖి పండగ సందర్భంగా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన రాఖి వేడుకల్లో బిజెపి మహిళా నాయకురాళ్లు ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తాకు రాఖి కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ప్రపంచంలో ఏ దేశంలో లేని విదంగా కేవలం మన భారత దేశంలో సోదరాభావానికి ప్రతీకగా దేశం అంతట రాఖి పండుగ జరుపుకోవడం మన సోదర భావానికి నిదర్శం అన్నారు. ఇది అనాది కాలంగా వస్తుందని భారతదేశానికి ఒక గొప్ప చరిత్ర సంస్కృతి, సాంప్రదాయలు కలిగి ఉందని భారతీయులంతా నా సోదరిమనులంటు పరాయి స్త్రీ ని కూడా అక్కగా, చెల్లిగా చూసే గొప్ప సంస్కృతి మన దేశంలోనే ఉందని అన్నారు. అలాంటి సంస్కృతిని, సోదరాభావన్నీ పెంపొందించే పండుగే రాఖి అని ఈ రాఖి అనేది అన్న - చెల్లికి, అక్క - తమ్ముినికి రక్షాగా ఉంటూ మనమంతా ఈ దేశానికి భరతమాతకు రక్షా ఉండాలని సూచించారు. చిన్నప్పటి నుంచే పిల్లలో సోదరాభావాన్నీ, దేశ భక్తిని నింపే ఇలాంటి సాంప్రదాయ పండుగల ప్రాముఖ్యతను భావి తరాలకు తెలియజేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో పంచరెడ్డి ప్రవళిక, మమతా, ఇందిరా, సుమిత్ర, హేమలత, వనిత, జ్యోతి, వరలక్ష్మి న్యాలం రాజు, నాగొల్ల లక్ష్మీనారాయణ, మాస్టర్ శంకర్, నారాయణ యాదవ్, మండల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఆహ్వాన పత్రిక అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త-మాక్లూర్

ఆలూర్ మండల గౌడ యువసేన ఆధ్వర్యంలో ఈ నెల 17న జరగనున్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిలివేడుకల సందర్భంగా గౌడ కులస్తులకు ఆహ్వాన పత్రికలు అందజేశారు. కల్లడి, గుత్ప, మచ్చర్ల, ఆలూరు, డికంపల్లి గ్రామాల గౌడ సమాజ సభ్యులకు మండల గౌడ యువసేన అధ్యక్షులు అర్జున్ గౌడ్, సంఘ సభ్యులతో కలిసి పత్రికలు అందించారు. జయంతి వేడుకల్లో ప్రతి గౌడ కులస్తుడు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పుంజు మనీష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సాయికృష్ణ గౌడ్, సహాయ కార్యదర్శి ప్రసాద్ గౌడ్, రాకేష్ గౌడ్, వివిధ గ్రామాల సంఘ అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న నిందితుడి అరెస్ట్ రిమాండ్

తిప్పర్తి : తిప్పర్తి మండల పరిధిలోని గంజాయి వ్యాపారం చేస్తున్నట్లు సమాచారం రావడంతో అరెస్టు చేసిన సంఘటన చోటుచేసుకుంది. తిప్పర్తి ఎస్ఐ వి శంకర్ తెలిపినవివరాల ప్రకారం శనివారం 1.00 గంటల సమయంలో మేడిశెట్టి పరశురాములు (29) కేశరాజుపల్లి, తిప్పర్తి మండలం), మహమ్మద్ షఫీ (నల్గొండ) గంజాయి వ్యాపారం చేస్తున్నారని నమ్మదగిన సమాచారం అందింది. ఎస్.ఐ. శంకర్ వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించి, వారి ఆదేశాల మేరకు సిబ్బంది, క్లూస్ టీమ్, పంచుల సమక్షంలో అనిశెట్టి దుప్పలపల్లి గ్రామ శివారులోని ప్రాంతంలో సోదా నిర్వహించారు.సోదాలో మేడిశెట్టి పరశురాములు పట్టుబడగా, అతని వద్ద 2 కిలోల గంజాయి (అంచనా విలువ రూ.50,000/-) స్వాధీనం చేసుకున్నారు. మహమ్మద్ షఫీ పరారీలో ఉన్నాడు. ప్రాథమిక విచారణలో, వీరు హైదరాబాద్ దూల్‌పేట్ నుండి గంజాయి తెచ్చి, చిన్న ప్యాకెట్లలో విక్రయిస్తున్నట్లు తేలింది. స్వాధీనం చేసిన గంజాయిని పంచుల సంతకాలతో సీజ్ చేసి, ఆధారాలుగా నమోదు చేశారు. అరెస్టయిన నిందితుడిని రిమాండ్‌కు పంపగా, పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు చేస్తున్నట్లు తిప్పర్తి ఎస్సై శంకర్ తెలిపారు.

## "అలరించిన స్వర సౌరభం భూలే బిస్రే గీత్"

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్




స్వర సౌరభం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన "భూలే బిస్రే గీత్" హిందీ గీతాల కార్యక్రమం వీక్షకులను అలరించింది. ఈ కార్యక్రమం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో గల ఆదర్శ హిందీ మహావిద్యాలయ ఆడిటోరియంలో అధ్యక్షుడు ఆయాచితం నాగరాజు శర్మ అధ్యక్షతన నిర్వహించారు. ఇందులో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రముఖ గాయక కళాకారులు తమ కళా నైపుణ్యాన్ని ఈ పాటల ద్వారా అద్భుతమైన రాగాలతో ఆకట్టుకున్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ సంయుక్త సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షుడు శ్యాంసుందర్ అగర్వాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఇంత మంచి గాయాకులు ఉండడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. హిందీలోని ప్రముఖ గాయకులైన వారి గేయాలకు తీసిపోని విధంగా సంగీతానికి అనుగుణంగా గీతాలను ఆలపించడం మధుర స్మృతులను గుర్తు చేసిందన్నారు. సినీ రంగంలో దశాబ్దాల క్రితం హిందీ సినీరంగంలో ప్రముఖ గాయకులు పాడిన పాటలను వింటుంటే వారిని ప్రత్యక్షంగా వీక్షించిన అనుభూతి కలిగిందన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరెన్నో ఉన్నత వేదికల అవకాశాలతో సంగీత ప్రియులను అలరించాలని ఆయన ఆకాంక్షించారు. ఇందులో భాగంగా హిందీ పాటలను పాడి వీక్షకులను రంజింపజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయక కళాకారులు సముద్రాల రాములు, సంతోష్ సుబేదార్, రాజుకుమార్ సుబేదార్, పురుషోత్తమాచార్య, నాగరాజు శర్మ, అన్నపూర్ణ, శ్రీలత తదితరులు తమ గేయాలను వినిపించారు. అనంతరం గాయకులను ఘనంగా సన్మానించారు.

## ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

**ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రఘురాం**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రఘురాం పిలుపునిచ్చారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నిజాంబాద్ జిల్లా కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నో జిల్లాలో బెనారస్ యూనివర్సిటీలో ఆవిర్భవించి బ్రిటిష్ సామ్రాజవాదులకు వ్యతిరేకంగా ఈ దేశం నుండి తరిమికొట్టడంలో కీలకపాత్ర పోషించిన సంఘం ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘమని ఉన్నారు. 89 సంవత్సరాలు పూర్తి చేసుకుని 90 సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా దేశవ్యాప్తంగా విద్య రంగ సమస్యల పైన ఎనలేని పోరాటాలు చేస్తూ విద్యార్థుల పక్షాన నిలబడిన ఏకైక సంఘం ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం అని అన్నారు. ఈ సందర్భంగా 90 సంవత్సరాల వార్షికోత్సవం ఈనేల 12 నుంచి 30 వ తేదీ వరకు గ్రామ స్థాయి నుంచి మండల, నియోజకవర్గం, జిల్లా స్థాయి వరకు ఘనంగా వార్షికోత్సవాలు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. కావున వార్షికోత్సవంలో విద్యార్థులు మేధావులు ఏఐఎస్ఎఫ్ సంఘం నాయకులు అందరూ పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరుతున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ యూనివర్సిటీ కన్వీనర్ సంజయ్, నిజాంబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కుశాల్, నాయకులు నవీన్ కృష్ణ, సుభొద్, అబ్దుల్ రెహమాన్, కుమార్, శ్రీకాంత్, టోకు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి తీర్థం తీసుకున్న గువ్వల

రానున్న రోజుల్లో వివిధ పార్టీల నుంచి తమ పార్టీలోకి అనేక మంది నాయకులు పెద్ద ఎత్తున రానున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అన్నారు. బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల రాజు ఆదివారం బిజెపిలో చేరారు. నాంపల్లిలోని పార్టీ కార్యాలయానికి గువ్వల తన అనుచరులతో వచ్చారు. పార్టీ అధ్యక్షుడు రాంచందర్ రావుకు గువ్వల మెడలో పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు ప్రసంగిస్తూ అవుటర్ రింగ్ రోడ్డు వద్ద గ్రేటర్‌కు గేట్ వే ఆఫ్ హైదరాబాద్ స్వాగత ద్వారం నిర్మించాలని అధికారులను ఆదేశించడాన్ని ప్రస్తావిస్తూ బిజెపిలోకి గేట్ వే ఆఫ్ తెలంగాణగా మారుతుందన్నారు. ఇప్పుడు బాలరాజు చేరినట్లే ఇంకా వివిధ పార్టీల నుంచి అనేక మంది నాయకులు రాబోతున్నారని ఆయన తెలిపారు. మేధావులు, న్యాయవాదులు, రైతులు, యువకులు, మహిళలు, నిరుద్యోగులు బిజెపిలోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. తాను పార్టీ అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత 16 జిల్లాల్లో 3500 కిలో మీటర్ల వరకూ పర్యటించానని అన్నారు. ఈ సందర్భంగా వేలాది మంది కార్యకర్తలను కలుసుకున్నానని, దారి పొడుగునా ప్రజలు తమ సమస్యల గురించి చెప్పారని ఆయన తెలిపారు. కాంగ్రెస్‌ను ప్రజలు విశ్వసించి ఓట్లు వేసి గెలిపిస్తే, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ఆయన విమర్శించారు.



కాంగ్రెస్, బిఆర్ఎస్ పాలన చూశారు కాబట్టి ఒక దఫా బిజెపికి అధికారం ఇచ్చి చూడండి అని ఆయన కోరారు. ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ ఫేక్ ఓట్లు, ఓట్ల చోరీ అంటూ కొత్త రాగం అందుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారని రాంచందర్ రావు విమర్శించారు. హిమాచల్ ప్రదేశ్, కర్నాటక, తెలంగాణ రాష్ట్రాల్లో కాంగ్రెస్ గెలుపొందినప్పుడు ఫేక్ ఓట్లు, ఓట్ల చోరీ గుర్తు రాలేదా? అని ఆయన ప్రశ్నించారు. బిజెపి ఓడినా, గెలుపొందినా ప్రజాస్వామ్యాన్ని విశ్వసిస్తుందని ఆయన తెలిపారు. మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ప్రసంగిస్తూ దేశ భక్తి కలిగిన అనేక మంది ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీలు బిజెపి వైపు చూస్తున్నారని అన్నారు. ప్రధాని మోడి ప్రతి పేద వాడికి సంక్షేమం, ప్రభుత్వ ఫలాలు, గౌరవం అందాలని ప్రయత్నిస్తున్నారని ఆయన తెలిపారు. నిబద్ధత గల కార్యకర్తగా పని చేస్తానని గువ్వల తెలిపారు.

TIMES OF VARTHA (11-08-2025)_times of varha main (13-2).qxd 8/11/2025 4:37 AM Page 7

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
11-08-2025


# ప్రతి ఎకరాకు సాగునీరందేలా కృషి

**రూ.630 కోట్లతో 33 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ**

**ఏడాదిలో జవహర్ ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలి**

**'సీతారామ' పూర్తి చేసి గోదావరి నీటిని ఖమ్మం జిల్లాకు తరలిస్తాం**

**బనకచెర్ల ప్రాజెక్టును అన్ని దశల్లో అడ్డుకుంటాం : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**జవహర్ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన**

**పాల్గొన్న మంత్రులు వాకాటి, ఉత్తమ్, కోమటిరెడ్డి, పొంగులేటి**



టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

కృష్ణ, గోదావరి జలాలను వినియోగించుకుంటూ ఖమ్మం జిల్లాలోని ప్రతీ ఎకరాకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ఖమ్మం జిల్లా మధిర, ఎర్రుపాలెం మండలాలకు సాగునీరు అందించేందుకు మధిర మండలం వంగవీడు గ్రామంలో రూ.630 కోట్లతో చేపట్టిన జవహర్ ఎత్తిపోతల పథకం పనులకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాకాటి శ్రీహరి, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, మట్ట రాగమయితో కలిసి భట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. మధిర ప్రాంతంలో లభించే నీటిని సద్వినియోగం చేసుకుంటేనే ఇక్కడ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఇప్పటికే కట్టలేరు ప్రాజెక్టు ఆధునీకరణ పూర్తి చేశామని తెలిపారు. 2012లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వం జవహర్ ఎత్తిపోతల పథకానికి మంజూరు ప్రతిపాదనలు పంపినట్టు చెప్పారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత ఈ పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు సంగతే పట్టించుకోలేదని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మళ్లీ ఈ ప్రాజెక్టుకు ప్రతిపాదనలు తీసుకొచ్చి సర్వే నిర్వహించి, నిధులు మంజూరు చేసినట్టు చెప్పారు. పాలేరు నుంచి సత్తుపల్లి వరకు నాగార్జున సాగర్ ఎడమ కాలువ ద్వారానే పంటలు పండుతున్నాయని తెలిపారు. ప్రతి రోజూ 11 టీఎంసీల నీరు ఏపీ తీసుకుంటుందని, ఈ దోపిడీ ఇలాగే కొనసాగితే 20 రోజుల్లో శ్రీశైలం ఖాళీ అవుతుందని, నాగార్జునసాగర్ చివరి ఆయకట్టు వరకూ సాగునీరు అందేలా పోరాటాలు కొనసాగించాలన్నారు. జలవనరుల శాఖ నుంచి కోర్టు వరకు అన్ని అవకాశాలను వినియోగించుకుంటూ రాయలసీమ ప్రాజెక్టులు, బనకచర్ల ప్రాజెక్టులను అడ్డుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్ కూడా రాయలసీమ ఎత్తిపోతల పథకం ఆపాలని విజ్ఞప్తి చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం 7 మండలాలను ఏపీకి కట్టబెట్టడం అన్యాయమన్నారు. బనకచర్ల ప్రాజెక్టుకు ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకునేది లేదని, తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసిన తర్వాత, వరద జలాల్లో మన వాటా తేలిన తర్వాతే కింది రాష్ట్రాలు ప్రాజెక్టుల గురించి ఆలోచించాలన్నారు. మధిర ప్రాంతానికి గేమ్ చేంజర్‌గా జవహర్ ఎత్తిపోతల పథకం ఉంటుందని చెప్పారు. రూ.630 కోట్లతో చేపట్టిన ఈ ఎత్తిపోతల పథకం పనులను ఏడాదిలోపు పూర్తి చేయాలని నీటి పారుదల శాఖమంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ ఎత్తిపోతల పథకం ద్వారా 33 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని, వైరా నదిలో 120 రోజుల్లో 4 టీఎంసీలు ఎత్తిపోసేలా ఈ ప్రాజెక్టు రూపకల్పన చేశామని, దీని నిర్మాణానికి 190 ఎకరాల భూసేకరణ చేయాల్సి ఉంటుందని, ఇందుకోసం రూ.45 కోట్లు కేటాయించినట్టు తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు పుష్కలంగా గోదావరి జలాలు తీసుకొస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్టుకు తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకంగా పనిచేస్తుందని, గోదావరి నది బోర్డు నుంచి సీడబ్ల్యూసీ వరకు ప్రతి దశలో ఆ ప్రాజెక్టును అడ్డుకుంటామని స్పష్టంచేశారు. గత పాలకుల అవినీతి కారణంగానే కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని జస్టిస్ కమిషన్ రిపోర్ట్ అందించిందని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. దిండి, సీతారామ, పాలమూరు, దేవాదుల ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. రూ.1200 కోట్లతో ఆర్అండ్‌బీ రోడ్ల నిర్మాణం చేపట్టామని, వంగవీడుకు డబుల్ రోడ్లు వేస్తామని తెలిపారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా రక్షాబంధన్ సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



రక్షాబంధన్ ను పురస్కరించుకొని స్థానిక బాలసదన్ లో ఘనంగా రక్షాబంధన్ సంబరాలు ఏర్పాటు చేసినట్లు అధ్యక్షుడు శ్యామ్ సుందర్ అగర్వాల్ తెలిపారు. ఈ సందర్భంగా కార్య నిర్వహణ అధికారి బరాడు మహేందర్ మాట్లాడుతూ రక్షాబంధన్ అనునది భారతీయుల సంప్రదాయ వేడుకాని ప్రతి చెల్లె అక్కకు తమ్ముడు అన్న ఎల్లవేళలా రక్షగా ఉంటూ అండదండలుగా ఉంటాడని, కేవలం అన్నా చెల్లి అక్క తమ్ముడు అని భావన కాకుండా హృదయానికి హత్తుకొని ఉన్న అభిమానం కలిగిన వ్యక్తులకు కూడా రక్షాబంధన్ రాఖీలను కొట్టి జరుపుకోవచ్చని, ముఖ్యంగా మన భారతదేశానికి అన్ని కాలాలలో సేవ చేస్తున్న మన సైనికులకు కూడా రాఖీలను కట్టి ఘనంగా రక్షాబంధన్ జరుపుకోవచ్చని అన్నారు. ఇక్కడ బాల సదంలోని బాలికలకు స్టీల్ వాటర్ బాటిల్ లని అందజేసి రాఖీలను కట్టించుకుని బిస్కెట్లను చాక్లెట్లను అందజేశారు. స్టీల్ బాటిల్లను క్లబ్ సభ్యులు దాత ధీరజ్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు కార్యదర్శి గోవింద్ ఝువర్, కోశాధికారి జుగల్ జాజు, జగదీశ్వర్ రావు, రాజ్ కుమార్ సుబేదార్, ధన్పాల్ శ్రీనివాస్, పార్సి రాజేశ్వర్, పవన్ పాండే, శ్రీకాంత్ జవహర్, బాబురావు, జుగల్ సోనీ, సతీష్ షా, మోటోరి మురళి, గంగారెడ్డి తదితరులతో పాటు బాలసదన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా లాభనా తీజ్ పండుగ

టైమ్స్ ఆఫ్ వార్త–గాంధారి



గాంధారి మండలంలోని వివిధ లాభనా తాండాలు తీజ్ పండుగతో కొత్త శోభను సంతరించుకున్నాయి. యువతులు, మహిళలు కొత్త పట్టుచీరలు, ఆభరణాలతో మెరిసిపోతూ పండుగ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకకు వచ్చిన అతిథులకు లాభనా సమాజ్ నాయకులు ఘన స్వాగతం పలికారు. తీజ్ పండుగ తమ సంప్రదాయంలో ఒక కీలక భాగమని, మహిళలు ఈ పండుగను ఎంతో గౌరవిస్తారని వారు తెలిపారు. గ్రామస్తులందరూ కలిసి మట్టి, పుల్లలతో తీజ్ విగ్రహాన్ని రూపొందించి, పసుపు, పూలతో అలంకరించారు. ఈ విగ్రహాన్ని తాండ నాయకుడి ఇంటి ముందు ఉంచి, మహిళలు, పురుషులు కలిసి తీజ్ పాటలకు నృత్యాలు చేసి సందడి చేశారు. ఈ ఉత్సవాల్లో మరో ప్రత్యేక ఆకర్షణ తొమ్మిది రోజుల పాటు బుట్టలలో పెంచిన గోధుమ మొలకలను చివరి రోజున పూజించడం. పండుగ సందర్భంగా నెయ్యి రోటీ, సిరా నైవేద్యంగా సమర్పించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కన్యలు తమ స్వచ్ఛతకు ప్రతీకగా ఒక రోజు ఉపవాసం ఉండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంవత్సరం కొత్తగా పెళ్లయిన మహిళలు కూడా తమ పుట్టింటికి వచ్చి ఈ వేడుకల్లో భాగమయ్యారు. బంధుమిత్రులతో కలిసి లాభనా సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఈ ఉత్సవాలు ముగిశాయి. మరుసటి రోజు ఉదయం తీజ్ విగ్రహాన్ని నీటిలో నిమజ్జనం చేయడంతో పండుగ వేడుకలు ముగిశాయి.

## వినాయకుడి కిరీటం కోసం 600 గ్రాముల వెండి విరాళం




టైమ్స్ ఆఫ్ వార్త –బాన్సువాడ:

పాత బాన్సువాడ వినాయకనగర్‌లోని శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయానికి దొనకంటి సుజాత–సాయిలు దంపతులు 600 గ్రాముల వెండి విరాళంగా అందజేశారు. ఈ వెండి వినాయకుడి మూలవిరట్టుకు కిరీటం తయారీ కోసం వినియోగించనున్నారు. వారి ఉదారతకు ఆలయ కమిటీతో పాటు కాలనీ ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలిపారు. "ఆ గణనాధుడు ఎల్లప్పుడూ మీ కుటుంబానికి ఆరోగ్యం, ఐశ్వర్యం, సుఖసంతోషాలు ప్రసాదించాలి" అని ఆలయ ప్రతినిధులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దొనకంటి రాములు, దొనకంటి విఠల్, దొనకంటి సునీత తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

**తహసీల్దార్ రేణుక చౌహాన్**

టైమ్స్ ఆఫ్ వార్త–గాంధారి



గాంధారి మండలంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ రేణుక చౌహాన్ సూచించారు. అల్పపీడనం ప్రభావంతో వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో వ్యవసాయ బావులు, చెరువులు, పొలాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె కోరారు. శిథిలావస్థలో ఉన్న పాత ఇళ్లలో నివసించరాదని హెచ్చరించిన ఆమె, ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే వెంటనే మండల అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. "ప్రజల ప్రాణాలు, ఆస్తులు కాపాడుకోవడానికి అందరూ సురక్షిత ప్రదేశాల్లో ఉండాలి" అని తహసీల్దార్ విజ్ఞప్తి చేశారు.

## హై మాక్స్ లైట్ల ప్రారంభం, ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన..

టైమ్స్ ఆఫ్ వార్త–గాంధారి



గాంధారి మండలంలోని గండివేట్ గ్రామంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదివారం కొత్తగా ఏర్పాటు చేసిన హై మాక్స్ లైట్లను ప్రారంభించారు. అనంతరం అదే గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరై నిర్మాణం జరుగుతున్న జానీ ఇంటిని పరిశీలించారు. ఈ సందర్భంగా, జానీ కుటుంబ సభ్యులు తమ సొంత ఇంటి కలను సాకారం చేసినందుకు ఎమ్మెల్యే మదన్ మోహన్ గారికి మరియు సీఎం రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ, నియోజకవర్గం మొత్తం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. బిల్లులు నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతున్నాయని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. పనుల పురోగతిపై గ్రామ పంచాయతీ సెక్రటరీలతో సమావేశాలు నిర్వహించి నివేదికలు తీసుకుంటున్నానని చెప్పారు. ఈ ఇళ్ల నిర్మాణాలతో పేద ప్రజల సొంత ఇంటి కల నిజమవుతుందని, మరిన్ని ఇళ్లు మంజూరు కావడానికి ప్రభుత్వంతో చర్చిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గాంధారి ఏఎంసి చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు, గాంధారి పట్టణ అధ్యక్షులు, మండల సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గండివేట్ గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గై పీర్ సవారిలో పాల్గొన్న కాసుల బాలరాజు..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్స్ వాడ నియోజక వర్గంలో బీర్కూర్ మండల కేంద్రంలో గై పీర్ సవారీ లో ఆదివారం పాల్గొన్న తెలంగాణ అగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మెన్ కాసుల బాల్ రాజ్ ఆయన వెంట విజయ్ ప్రకాష్, మాజి ఎం పిపి రఘు,రాజు పటేల్ శశికాంత్ , మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ రాములు , హన్మాండ్లు , మన్నన్ , అజహర్ , రఘు తదితరులు, ఉన్నారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న కాసుల బాలరాజు..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గంలోని పలు మండలాల్లో నిర్వహించిన పలు వివాహ శుభ కార్యక్రమంలో పాల్గొనివధువరులనుఆశీర్వదించిన తెలంగాణ అగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మెన్ కాసుల బాల్ రాజ్. ఆయన వెంట పోచారం సురేందర్ రెడ్డి , అంబర్ సింగ్ , మనోహర్ , పవన్ , రఘు , విజయ్ ప్రకాష్ , తదితరులు, పాల్గొన్నారు.



## యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజు నివాసంలో ఆదివారం నాడు యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు బాన్సువాడ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ మన్సూర్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూ యువజన కాంగ్రెస్లో పని చేసిన పలువురు నేతలు ఇప్పుడు ఉన్నత పదవుల్లో ఉన్నారని మన్సూర్ గుర్తు చేశారు. రాజకీయంగా ఎదుగుదలకు యువజన కాంగ్రెస్ మెట్లు లాంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గం లోని అన్ని మండలాల యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## నర్సపూర్ రోడ్డు సమస్యపై బీజేపీ విమర్శలు





టైమ్స్ ఆఫ్ వార్త – గాంధారి

గాంధారి మండలంలోని నర్సపూర్‌లో రోడ్డు పనులు పూర్తి చేయడంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు విఫలమయ్యారని బీజేపీ మండల అధ్యక్షుడు మధుసూదన్ రావు తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని ఎమ్మెల్యే నిలబెట్టుకోలేదని, 18 నెలలుగా గ్రామాన్ని సందర్శించలేదని ఆయన మండిపడ్డారు. గతంలో రూ. 4.5 కోట్లతో రోడ్డు పనులు మంజూరయ్యాయని ఐదుగురు నాయకులు చెప్పి మోసం చేశారని, ఎమ్మెల్యే ఫొటోకు బలవంతంగా పాలాభిషేకం చేయించారని మధుసూదన్ రావు ఆరోపించారు. రోడ్డుపై నిలిచిపోయిన వర్షపు నీటిని బీజేపీ కార్యకర్తలు తొలగించారని తెలిపారు. ఈ సమస్యపై ఎమ్మెల్యే వెంటనే స్పందించి పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పూరి జగన్నాథ్ యాత్రకు బయలుదేరి వెళ్లిన బాన్సువాడ భక్తులు..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ డివిజన్ కేంద్రంలోని పోచారం బీడీ వర్కర్స్ కాలనీ నుండి భక్తులు శనివారం రాత్రి సాయి కృష్ణ టూర్స్ ట్రావెల్స్ వారి ఆధ్వర్యంలో పూరి జగన్నాథ యాత్రకు బయలుదేరి వెళ్లారు. ఈ యాత్ర సంపూర్ణంగా విజయవంతం కావాలని కాలనీ వాసులు ఆభగవంతుని వేడుకున్నారు. ఈకార్యక్రమంలో బీడీ వర్కర్స్ కాలనీ ప్రజలు, భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.